RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్

18వ వసంతంలోకి

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :309 శుక్రవారం , మార్చి 06, 2026, పేజీలు -20 వెల :5/-

# రాజ్యసభ అభ్యర్థులుగా సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి

## సిఎం రేవంత్, మంత్రులు, ఎమ్మెల్యేల రాకతో కోలాహలం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :**

తెలంగాణ నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున రాజ్యసభ అభ్యర్థులుగా అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల అధికారి ఉపేందం రెడ్డికి నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్‌తో పాలు పలువురు మంత్రులు హాజం య్యారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు పెద్ద ఎత్తున అసెంబ్లీ ప్రాంగణానికి చేరుకున్నారు. తెలంగాణ తరఫున రాజ్యసభకు రెండోసారి వెళ్లడం అదృష్టంగా భావిస్తున్నట్లు అభిషేక్ సింఘ్వీ తెలిపారు. కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే, అగ్రనేతలు సోనియా, రాహుల్, కేసీ వేణుగోపాల్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. - మిగతా2లో



# తెలుగు రాష్ట్రాల్లో టెన్త్ పరీక్షలకు రెడీ

## వాట్సాప్ ద్వారా హాల్‌టిక్కెట్లు డౌన్‌లోడ్‌కు అవకాశం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** తెలుగు రాష్ట్రాల్లో పదో తరగతి పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లు విడుదలయ్యాయి. తెలంగాణలో మార్చి14 నుంచి.. ఏపీలో16 నుంచి టెన్త్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ఈ పరీక్షలకు ఇంకా కొన్ని రోజులు మాత్రమే గడువు ఉంది. దీంతో ఆయా రాష్ట్రాల ఎస్ఎస్‌సీ బోర్డులు పరీక్షల హాల్‌టికెట్లను గురువారం విడుదల చేశాయి. వివిధ విభాగాలకు చెందిన విద్యార్థుల హాల్ టికెట్లను వెబ్‌సైట్‌లలో వేర్వేరుగా అందుబాటులో అధికారులు ఉంచారు. తెలంగాణలో విద్యార్థులు తమ హాల్‌టికెట్లను బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ అధికారిక - మిగతా2లో




# ట్రంప్‌కు మరో ఎదురుదెబ్బ

## అమెరికన్ ట్రేడ్ కోర్టు తీర్పు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది. దిగుమతులపై విధించిన సుంకాలను తిరిగి చెల్లించాల్సిందేనని ట్రేడ్ కోర్టు తీర్పు ఇచ్చింది. ఇటీవల 1977 అంతర్జాతీయ అత్యవసర ఆర్థిక అధికారాల చట్టం కింద ట్రంప్ విధించిన - మిగతా2లో

# మరోమారు సోనూసూద్ ఉదారత

## గల్ఫ్‌లో చిక్కుకున్న వారికి వసతి సౌకర్యం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :**

కరోనా కష్టకాలంలో నటుడు సోనూ సూద్ దేశవ్యాప్తంగా ప్రజలను ఎంత గా ఆదుకున్నారో తెలిసిందే వలస కార్మికులకు అండగా నిలిచారు. ఎంతో మందికి ఉపాధి చూపించారు. విదేశాల్లో చిక్కుకున్న వారిని ప్రత్యేక విమానాల ద్వారా తమ ఇళ్లకు చేర్చారు. ఇలా ఆపదలో ఉన్న వారికి 'నేనున్నా' అంటూ - మిగతా2లో



# అమెరికా కోసం భారత నావికాదళం

## వార్తలను తిప్పికొట్టిన భారత ప్రభుత్వం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :**

మధ్య ప్రాచ్యంలో కొన్ని రోజులుగా భీకర యుద్ధం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ఇరాన్ పై దాడుల కోసం అమెరికా నావికాదళం భారత నౌకల ను ఉపయోగిస్తోందంటూ విస్తృతంగా జరుగుతున్న ప్రచారాలను కేంద్రం ఖండించింది. ఆ ఆరోపణలు పూర్తిగా అవాస్తవం, నిరాధారమని కేంద్ర విదేశాంగ శాఖ - మిగతా2లో



# మూసీ పేరుతో కాంగ్రెస్ దోపిడీ

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** మూసీ పేరుతో దోచుకోవడానికే కాంగ్రెస్ ప్రభుత్వం కుటిల ప్రయత్నాలు చేస్తున్నదని సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ పాలనలో వికాసం, కాంగ్రెస్ పాలనలో విధ్వంసం కొనసాగుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. - మిగతా2లో



# కుదుట పడ్డ స్టాక్ మార్కెట్లు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** పశ్చిమాసియాలోని ఉద్రిక్తతల కారణంగా గత మూడు సెషన్లలో భారీ నష్టాలను చవిచూసిన దేశీయ సూచీలు గురువారం కోలుకున్నాయి. అణు ఒప్పందం విషయంలో ఇరాన్ కాస్త వెనక్కి తగ్గినట్టు ఆ దేశ విదేశాంగ మంత్రి మాట్లాడడం సూచీలపై పాజిటివ్ ప్రభావాన్ని చూపింది. అలాగే కనిష్ఠాల వద్ద మదుపర్లు కొనుగోళ్లకు మొగ్గు చూపడం, అంతర్జాతీయంగా కొన్ని సానుకూల సంకేతాలు - మిగతా2లో



# పోలీసులతో గస్తీ ముమ్మరం

## రాత్రి వేళల్లో కాలనీల్లో పర్యటన



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఫుట్ పెట్రోలింగ్‌ను మరింత బలోపేతం చేసే దిశగా పోలీసులు వినూత్న కార్యాచరణ చేపట్టారు. కేవలం పెట్రోలింగ్ వాహనాల గస్తీకే పరిమితం కాకుండా, ప్రజల మధ్యకు నేరుగా నడుచుకుంటూ వెళ్తూ 'మేమున్నం' అనే భరోసా కల్పించే విధంగా ఈ కొత్త విధానానికి శ్రీకారం చుట్టారు. ప్యాట్రోల్ కార్లు, - మిగతా2లో

# గణపతి లొంగిపోతున్నట్లుగా ప్రచారం

## సొంతూరులోనూ వార్తల పై ప్రజల ఆసక్తి




**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** మావోయిస్టు అగ్రనేత గణపతి స్వగ్రామం బీర్‌పూర్ బుధవారం రాత్రి టెన్షన్ వాతావరణం నెలకొంది. మావోయిస్టు అగ్రనేత ఢిల్లీలో లొంగిపోతున్నాడని వార్తలు రావడంతో గ్రామంలో ఒకేసారిగా టెన్షన్ వాతావరణం నెలకొంది.గ్రామంలోని వృద్ధులు, - మిగతా2లో

# లిక్కర్ కేసు కొట్టేయడంతో స్వామికి మొక్కు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తిరుమలకు కాలినడకన వెళ్లి శ్రీవారిని దర్శనం చేసుకునేందుకు తిరుపతి చేరుకున్నారు. తిరుపతిలోని అలిపిరి వద్ద నుంచి - మిగతా2లో






# హైదరాబాద్‌లో మరో రియల్ మోసం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** హైదరాబాద్‌లో మరో రియల్ ఎస్టేట్ మోసం వెలుగులోకి వచ్చింది. అపార్ట్‌మెంట్ల నిర్మాణం పేరుతో వందల కోట్ల రూపాయల కు కుచ్చుటోపీ పెట్టింది త్రిపురా కన్స్ట్రక్షన్స్. దీంతో పోలీసులు ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పసుపులేటి సుధాకర్ అతని భార్యను అరెస్ట్ - మిగతా12లో

# ట్రంప్‌కు మరో ఎదురుదెబ్బ

-మొదటిపేజీ తరువాయి

భారీ టారిఫ్‌లను సుప్రీం కోర్టు రద్దు చేసింది. ఇక పై ఈ టారిఫ్‌ల వసూళ్లు నిలిపివేయాలని కోర్టు అధికారులకు ఆదేశించింది. అయితే, ఇప్పటికే వసూలు చేసిన సుంకాలను తిరిగి ఇవ్వాలా లేదా అన్న అంశంపై స్పష్టత ఇవ్వలేదు. తాజాగా ట్రేడ్ కోర్టు తీర్పుతో ఆ విషయంపై స్పష్టత వచ్చింది. అట్మస్ ఫిల్ట్రేషన్ అనే సంస్థ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయమూర్తి రిచర్డ్ ఈటన్, ఈ సుంకాలు చెల్లించిన దిగుమతిదారులు రీఫండ్ పొందేందుకు అర్హులని పేర్కొన్నారు. అలాగే టారిఫ్‌ల రీఫండ్‌కు సంబంధించిన కేసులను తానే పర్యవేక్షిస్తానని తెలిపారు. అమెరికాలోకి దిగుమతయ్యే వస్తువులపై విధించిన సుంకాలు సాధారణంగా 'లిక్విడేషన్' అనే పక్రియ ద్వారా ఖరారు అవుతాయి. ఈ పక్రియలో కస్టమ్స్ అధికారులు నిర్ణయించిన సుంకాలపై దిగుమతిదారులు అభ్యంతరం వ్యక్తం చేయడానికి 180 రోజుల గడువు ఉంటుంది. ఆ గడువు దాటితే నిర్ణయించిన మొత్తాన్ని చెల్లించాల్సిందే. ఇప్పటికే లిక్విడేషన్ పక్రియ పూర్తయిన దిగుమతుల విషయంలో కూడా టారిఫ్‌లు లేకుండా కొత్తగా లెక్కలు చేయాలని సూచించింది. ఇదిలా ఉండగా, ప్రపంచ దేశాలపై సుమారు 15 శాతం వరకు కొత్త సుంకాలను విధించే ప్రతిపాదన ఈ వారం అమల్లోకి రావొచ్చని అమెరికా ఆర్థిక శాఖ కార్యదర్శి స్కాట్ బెసెంట్ తెలిపారు.

# మరోమారు సోనూసూద్ ఉదారత

-మొదటిపేజీ తరువాయి

ఇలా ఆపదలో ఉన్న వారికి 'నేనున్నా' అంటూ అండగా నిలుస్తూ.. తనలోని మానవత్వాన్ని చాటుకున్నారు. ఇప్పుడు యుద్ధ పరిస్థితుల కారణంగా విమాన సర్వీసులు రద్దు కావడంతో దుబాయ్‌లో చిక్కుకుపోయిన ప్రయాణికులకు ఆయన సాయం చేయాలని నిర్ణయం తీసుకున్నారు. అక్కడ ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ఉచితంగా వసతి కల్పిస్తామని ప్రకటన చేశారు. ఏ దేశస్థులైనా సరే, ఎలాంటి షరతులు లేకుండా ఈ సదుపాయం ఉపయోగించుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ఓ పోస్ట్ చేశారు. 'కష్ట సమయంలో మనసున్న మనిషిగా ముందుకు రావడం ఎంతో అవసరం. సహాయం అవసరమైనవారు ఇన్‌స్టాగ్రామ్ వేదికగా డిటైల్స్‌తో మెసేజ్ చేయండి. మా టీమ్ తక్షణమే స్పందిస్తారు' అని ఆయన పోస్ట్‌లో పేర్కొన్నారు. తనను సంప్రదిస్తే వారికి అక్కడే ఉచిత వసతిని సమకూరుస్తానని ప్రకటించారు.

# అమెరికా కోసం భారత నావికాదళం

-మొదటిపేజీ తరువాయి

ఆ ఆరోపణలు పూర్తిగా అవాస్తవం, నిరాధారమని కేంద్ర విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. అమెరికా మాజీ ఆర్మీ కల్నల్ డగ్లస్ మాక్‌గ్రెగర్ ఇటీవల ఓ ఛానల్ ఇంటర్వ్యూ సందర్భంగా మాట్లాడుతూ.. 'గల్ఫ్ ప్రాంతంలో అమెరికా సైనిక స్థావరాలపై ఒత్తిడి పెరగడంతో మా నావల్ బేస్‌లు ధ్వంసమయ్యాయి. మా నౌకాశ్రయ సదుపాయాలూ ధ్వంసమయ్యాయి. ఇప్పుడున్న పరిస్థితుల్లో మేము భారత్, ఆ దేశానికి చెందిన నౌకాశ్రయాలపై ఆధారపడాల్సి వస్తోంది. ఇది సరైన మార్గం కాదు. అయినప్పటికీ పరిస్థితుల ప్రభావం కారణంగా అలా చేయక తప్పడం లేదు' అని మాక్‌గ్రెగర్ అన్నారు. ఆయన చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం కావడంతో ఈ వివాదం చెలరేగింది. దీనిపై స్పందించిన కేంద్ర విదేశాంగ శాఖ ఫ్యాక్ట్‌చెక్ విభాగం.. ఆ వ్యాఖ్యలను పూర్తిగా ఖండించింది. 'భారత పోర్టులు అమెరికా దాడులకు ఉపయోగిస్తు న్నాయన్న వార్తల్లో ఎలాంటి నిజం లేదు' అని 'ఎక్స్' వేదికగా ప్రకటించింది. నిర్ధారణ లేని సమాచారం సోషల్ మీడియాలో పోస్ట్ చేయొద్దని హెచ్చరించింది.

# కుదుట పడ్డ స్టాక్ మార్కెట్లు

-మొదటిపేజీ తరువాయి

అలాగే డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి కాస్తంత కోలుకుంది. అలాగే ఆయిల్, గ్యాస్ రంగ స్టాక్స్‌లో కొనుగోళ్లు కూడా కలిసొచ్చాయి. చివరకు సెన్సెక్స్, నిఫ్టీ లాభాలతో రోజును ముగించాయి .గత సెషన్ ముగింపు (79,116)తో పోల్చుకుంటే గురువారం ఉదయం 400 పాయింట్లకు పైగా లాభంతో మొదలైన సెన్సెక్స్ రోజంతా లాభాల్లోనే కదలాడింది. మధ్యాహ్నం తర్వాత ఆ లాభాలు మరింత పెరిగాయి. ఒక దశలో దాదాపు 1200 పాయింట్లు లాభపడి 80,303 వద్ద ఇంట్రాడే గరిష్ఠానికి చేరుకుంది. చివరకు సెన్సెక్స్ 811 పాయింట్ల లాభంతో 79,927 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 285 పాయింట్ల నష్టంతో 24,765 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్, నిఫ్టీలో మాజగాన్ డాక్, నాల్కో, బ్లూ స్టార్, బీఎస్ లిమిటెడ్, పెట్రోనాట్ ఎల్ఎన్‌జీ మొదలైన షేర్లు లాభాలు ఆర్జించాయి. ఆయిల్ ఇండియా, కేపీఐటీ టెక్, ఎంఫసిస్, కోఫోర్జ్, పెర్సిస్టెంట్ మొదలైన షేర్లు నష్టాల బాటలో సాగాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 867 పాయింట్లు లాభపడింది. బ్యాంక్ నిఫ్టీ 300 పాయింట్లు ఆర్జించింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 91.60గా ఉంది.

# గణపతి లొంగిపోతున్నట్లుగా ప్రచారం

-మొదటిపేజీ తరువాయి

గ్రామంలోని వృద్ధులు, యువకులు, మహిళలు ఆసక్తితో టీవీల వద్ద కూర్చొని ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలుసుకున్నారు. ఉపాధ్యాయుడిగా ఉండి ఉద్యమాల్లోకి వెళ్లిన గణపతి ఇప్పుడు ఎలా ఉన్నాడో చూడాలనే ఆత్రుతతో బీర్‌పూర్ ప్రజలు ఎదురుచూస్తున్నారు. ముప్పాల లక్ష్మన్‌రావ్ అలియాస్ గణపతి లొంగిపోవాలని 2013లో బీర్‌పూర్ గ్రామంలో అప్పటి ఎస్పీ శివకుమార్ ఆద్వర్యంలో అంతర్మథనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలో ఎస్పీ శివకుమార్ బస చేశారు. వేదికపై గణపతి లొంగిపోవాలని జనస్రవంతిలో కలవాలని ఎస్పీ ఆహ్వానించారు. అయితేప సిఎం రేవంత్ బుధవారం ఢిల్లీ వెళ్లడం, హోంమంత్రి అమిత్ షాను క లిసిన సందర్భంలో నక్సల్స్ లొంగుబాటుపై చర్చించారు. ఇటీవల లొంగిన నక్సల్స్ వివరాలు అందించారు. అందులో ప్రముఖులు ఉన్నారు. ఈ క్రమంలో గణపతి కూడా లొంగిపోతాడని, పోలీసుకలు టచ్‌లోకి వచ్చాడని ప్రచారం సాగింది.

# రాజ్యసభ అభ్యర్థులుగా సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి

-మొదటిపేజీ తరువాయి

రాజ్యసభ అభ్యర్థిగా అవకాశం కల్పించిన అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలుపు తున్నట్లు వేం నరేందర్‌రెడ్డి చెప్పారు. పస్తుతం సిటింగ్ ఎంపీగా ఉన్న అభిషేక్ మను సింఘ్వీ పేరును కాంగ్రెస్ ఎంపిక చేయగా ఆయన బుధవారం సాయంత్రమే హైదరాబాద్ వచ్చారు. రెండో స్థానానికి అభ్యర్థి ఎవరనే దాని పై రాత్రి వరకు చర్చలు, సంప్రదింపుల తర్వాత వేం నరేందర్‌రెడ్డి పేరును ఖరారు చేశారు. ఈయనకు రాజ్యసభ అభ్యర్థిత్వం ఖరారు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గట్టిగా కోరడం, అందరితో సన్నిహిత సంబంధాలుండే నరేందర్‌రెడ్డి పేరుపై ఎవరి నుంచీ అభ్యంతరాలు వ్యక్తం కాకపోవడంతో అధిష్ఠానం కూడా చివరకు సీఎం మాటకే ప్రాధాన్యం ఇచ్చింది. ఒకవేళ బీఆర్ఎస్ తన అభ్యర్థిని రంగంలోకి దింపితే రెండో స్థానానికి పోటీ అనివార్యమవుతుంది. ఆ పార్టీ పోటీలో లేకుంటే రెండు స్థానాలను కాంగ్రెస్ ఏకగ్రీవంగా దక్కించుకుంటుంది. మొదటి స్థానానికి అభిషేక్ సింఘ్వీ ఎన్నికకు ఎలాంటి సమస్య లేదు. రెండో స్థానానికి అవసరమైన మెజార్టీ కాంగ్రెస్‌కు లేదు. ఎంఐఎంపై ఆధారపడాల్సి ఉంటుంది. పోటీ లేకుంటే ఎన్నిక ఏకగ్రీవమవుతుంది. అయితే ఎంఐఎం కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపింది.

# తెలుగు రాష్ట్రాల్లో టెన్త్ పరీక్షలకు రెడీ

-మొదటిపేజీ తరువాయి

తెలంగాణలో విద్యార్థులు తమ హాల్‌టికెట్లను బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ అధికారిక వెబ్‌సైట్ , ఏపీ విద్యార్థులు వాట్సాప్‌లో హాల్ టికెట్లు పొందవచ్చు. ఇక ఏపీ విద్యార్థులు మనమిత్ర (వాట్సాప్ నంబర్ 9552300009) లేదా లీప్ యాప్ ద్వారా.. అలాగే తెలంగాణ విద్యార్థులు వాట్సప్ నంబర్ (8096958096) ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అలా కుదరకుంటే.. సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల వద్ద నుంచి కూడా ఈ పరీక్ష హాల్ టికెట్లను విద్యార్థులు పొందవచ్చు. తెలంగాణ అభ్యర్థులు 8096958096 వాట్సప్ నంబర్‌కు హాయ్ అని సందేశం చేయగానే మీ ఫోన్‌కి వెల్‌కమ్‌టూ మీ సేవ అని వస్తుంది. చాట్‌లో టైప్ చేసి మెసేజ్ చేయండి. మీ మొబైల్‌కు ఒక లింక్ వస్తుంది. ఆ లింక్‌ను ఓపెన్ చేసి జిల్లా, పాఠశాల పేరును ఎంచుకోండి. విద్యార్థి పేరు, పుట్టిన తేదీ నమోదు చేస్తే హాల్‌టికెట్ మీ ఫోన్‌లోనే వస్తుంది. ఈ హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసి భద్రపరుచుకోండి. ఏపీలో వాట్సప్‌లో డౌన్‌లోడ్ ఇలా.. మీ ఫోన్‌లో 552300009 నంబర్‌కు హాయ్ అని మెసేజ్ పంపాలి. సర్వీస్ సెలక్షన్ అనే ఆప్షన్ వస్తుంది. ఎడ్యుకేషన్ సర్వీసెస్‌ను ఎంచుకోండి. అక్కడ ఎస్ఎస్సీ హాల్‌టికెట్ అనే ఆప్షన్‌ను సెలక్ట్ చేసుకోవాలి. అప్లికేషన్ నంబర్/ చైల్డ్ ఐడీతోపాటు పుట్టిన తేదీ వివరాలను ఎంటర్ చేయాలి. రెగ్యులర్/ప్రైవేట్/ ఓఎస్ఎస్సీ రెగ్యులర్/ఒకేషనల్‌లలో మీకు సంబంధించిన కేటగిరీని ఎంచుకొని కన్‌ఫర్మ్ చేయాలి. ఆ తర్వాత కొన్ని నిమిషాలకు హాల్‌టికెట్ మీ వాట్సప్ నంబర్‌కే వస్తుంది. ఈ హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసి భద్రపరుచుకోవాలని సూచించారు.

# మూసీ పేరుతో కాంగ్రెస్ దోపిడీ

-మొదటిపేజీ తరువాయి

ఒక్క ఇటుకను పేర్చనోడికి కూల్చే హక్కులేదని మండిపడ్డారు. నాగోల్ మూసీ పరీవాహక ప్రాంతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సుందరీకరణ పనులను గురువారం బీఆర్ఎస్ నేతలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నాడు మూసీలోని మురుగు నీరుని శుద్ధి చేయాలని బీఆర్ఎస్ ముందుకెళ్లింది. దేశంలోనే అతిపెద్దది అయిన నాగోల్ ఎస్టీపీని రూ. 4వేలకోట్లతో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించాం. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇండ్లు కూల్చకుండా, భూములు కోల్పోకుండా మూసీని అభివృద్ధి చేశామన్నారు. 2023 డిసెంబర్ వరకు 85 శాతం ఎస్టీపీ నిర్మాణం పూర్తయింది. 15 బ్రిడ్జీలు కేసీఆర్ ప్రభుత్వం మంజూరు చేసింది. మిగతా పెండింగ్ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. బంగారుపల్లెంలో పెట్టి కేసీఆర్ తెలంగాణను అప్పగించారు. కాంగ్రెస్ స్వార్థం కోసం రూ. 16 వేల కోట్ల అయ్యే ప్రాజెక్ట్ వ్యయం పది రెట్లు పెంచి 1.50లక్షల కోట్ల భారీ స్కాంకు తెరతీశారని ఆరోపించారు. హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం అరాచకం సృష్టిస్తున్నది. రేవంత్ రెడ్డి అన్న తిరుపతి రెడ్డి ఇల్లు ఎఫ్‌టీఎల్ జోన్‌లో ఉంది అది కూలగొట్టే దమ్ము ఉందా అని ప్రశ్నించారు. ప్రజలను రోడ్డున పడేసి ఏం సాధిస్తారన్నారు. సీఎం రేవంత్, మంత్రులు ఇలా అందరి ఇళ్లు బఫర్ జోన్‌లో ఉన్నాయి. మహబూబ్‌నగర్‌లో దివ్యాంగులు ఇళ్లు కూల్చారు. ఖమ్మంలో పేదల గుడిసెలను బుల్డోజర్లతో నేలమట్టం చేశారు. ఇవన్నీ రాహుల్ గాంధీకి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. మూసీ పరివాహక ప్రాంత ప్రజలను బయపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. రేవంత్‌కు రూ.16 వేల కోట్లతో మూసీని సుందరీకరించడం చేతకాకపోతే మేము చేసి చూపిస్తామని సవాల్ విసిరారు. రాష్ట్రంలో హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలకు హద్దే లేదని కేటీఆర్ విమర్శించారు. పేదల ఇళ్లు కూల్చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ. 1.50 లక్షల కోట్లతో మూసీ సుందరీకరణ పనులు చేస్తామని సీఎం రేవంత్ చెబుతున్నారు. రూ.16వేల కోట్లతోనే ఆ పనులను చేయొచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు గెలిపించింది హామీల అమలు కోసమేనని గుర్తు చేశారు. రెండున్నరేళ్లలో ఒక్క ఇల్లు నిర్మించినట్లు చూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకొంటా. మూసీ సుందరీకరణ పనుల బాధ్యత మాకు అప్పగిస్తే రూ.16వేల కోట్లకే చేసి చూపిస్తాం. ఒక్క ఇల్లు కూడా కూల్చకుండా అభివృద్ధి చేస్తాం అని కేటీఆర్ అన్నారు. కెటిఆర్ వెంట మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎల్‌బి నగర్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ సురభి వాణీదేవి తదితరులు ఉన్నారు.

# లిక్కర్ కేసు కొట్టేయడంతో స్వామికి మొక్కు

-మొదటిపేజీ తరువాయి

తిరుపతిలోని అలిపిరి వద్ద నుంచి కాలినడకన తిరుమల బయల్దేరిన ఆమె.. ముందుగా మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు.. గత నాలుగేళ్లుగా చేయని తప్పుకు తాను మానసిక వేదన అనుభవించానని కవిత తెలిపారు. అయితే దేవుడి దయతో తనపై ఉన్న కేసును కోర్టు పూర్తిగా కొట్టివేసిందని చెప్పారు. ఆ కేసు నుంచి విముక్తి లభిస్తే కాలినడకన తిరుమలకు వచ్చి స్వామివారిని దర్శించుకుంటానని మొక్కుకున్నానని, ఆ మొక్కును తీర్చుకోవడానికి ఇప్పుడు తిరుమలకు వచ్చానని వెల్లడించారు. అదే సమయంలో తెలంగాణ రాజకీయాల్లో కీలక ప్రకటన చేశారు. మరో రెండు నెలల్లో తెలంగాణలో కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఈ పార్టీని స్థాపించనున్నట్లు చెప్పారు. కుల, మత, వర్గ భేదాలు లేకుండా ప్రజలకు సేవ చేసే పార్టీగా దీనిని తీర్చిదిద్దుతామని కవిత తెలిపారు. తెలంగాణ ఫస్ట్ అనే నినాదంతో ప్రజల సమస్యలను మైక్రో లెవెల్‌లో పరిష్కరించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్ష పాత్రను బీఆర్ఎస్ సరిగా నిర్వహించలేకపోయాయని ఆమె విమర్శించారు. మరోవైపు.. ఆంధ్రప్రదేశ్ ప్రజలపై తమకు ఎలాంటి ద్వేషం లేదని, రాజకీయ ఆధిపత్యాన్ని మాత్రమే వ్యతిరేకించామని కవిత స్పష్టం చేశారు. అలాగే హైడ్రా చర్యలపై కూడా ఆమె విమర్శలు గుప్పించారు. హైడ్రా పేదలను ఇబ్బంది పెట్టి పెద్దల కోసం పనిచేస్తోందని ఆరోపించారు. తాను ఎప్పుడూ పేదల పక్షాన నిలబడి పోరాడతానని కవిత అన్నారు. అలాగే తనకు న్యాయం చేసిన న్యాయవ్యవస్థకు కృతజ్ఞతలు తెలిపారు.

# పోలీసులతో గస్తీ ముమ్మరం

-మొదటిపేజీ తరువాయి

ప్యాట్రోల్ కార్లు, బ్లూ కోల్ట్ సిబ్బంది తమ వాహనాలను నిలిపివేసి, నిత్యం ప్రజలతో మమేకమవుతూ జనసంచారం అధికంగా ఉండే ప్రధాన రహదారులు, మార్కెట్ ప్రాంతాలు, బస్టాండ్‌లు, నివాస కాలనీలు, చిన్న చిన్న వీధుల్లో పోలీసులు కాలినడకన పర్యటిస్తూ క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలిస్తున్నారు. ప్రజలతో నేరుగా మాట్లాడి అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ, అనుమానాస్పద వ్యక్తులు లేదా కదలికలు గమనించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరుతున్నారు. ప్రజల్లో భద్రతా భావనను పెంపొందించడం, అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గుర్తించడం, అనుమానితులను తనిఖీ చేయడమే లక్ష్యంగా ఈ ఫుట్ పెట్రోలింగ్‌ను పోలీసులు సమర్థవంతంగా అమలు చేస్తున్నారు. దీనివల్ల రాత్రి వేళల్లో సామాన్య ప్రజల్లో ధైర్యం పెరగడమే కాకుండా, నేరస్థుల్లో భయం కలుగుతోంది. క్షేత్రస్థాయిలో స్థానికులతో నేరుగా సంభాషించడం ద్వారా కమ్యూనిటీ పోలీసింగ్‌ను బలోపేతం చేస్తూ, నేర నియంత్రణకు పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ప్రజల రక్షణెళి ధ్యేయంగా ఈ ఫుట్ పెట్రోలింగ్ నిరంతరం కొనసాగుతుందని అధికారులు తెలిపారు. బ్లూ కోల్ట్స్, పెట్రోలింగ్ సిబ్బంది వాహనాలను పక్కన పెట్టి, మార్కెట్లు, బస్టాండ్‌లు మరియు నివాస ప్రాంతాల్లో కాలినడకన పర్యటిస్తున్నారు. వాహనాలు వెళ్లలేని ఇరుకైన సందుల్లో కూడా పోలీసులు తిరగడం వల్ల అసాంఘిక కార్యకలాపాలకు చెక్ పడుతోంది. రాత్రి వేళల్లో పనిచేసే కార్మికులు, వ్యాపారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసు కుంటున్నారు. అనుమానాస్పద కదలికలు ఉంటే వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. రాత్రి వేళల్లో కారణం లేకుండా తిరిగే వారు, పాత నేరస్థుల వివరాల సేకరిస్తారు. నిర్మానుష్య ప్రాంతాలలో మద్యం సేవించే వారి కట్టడి, అసాంఘిక కార్యకలాపాల కట్టడికి పూనుకొంటారు. నంబర్ ప్లేట్ సరిగ్గా లేని, అనుమానాస్పదంగా ఉన్న వాహనాలు తనిఖీ చేస్తారు. ప్రజల మధ్య ఉండటం వల్ల పోలీసుల పై ప్రజల్లో భరోసా భావం పెరుగుతుంది. స్థానికులతో స్నేహపూర్వకంగా ఉండడం వల్ల ఒక్కోసారి నేరాలకు సంబంధించిన ముందస్తు సమాచారం తెలుసుకునే వీలుంది. కొత్తంగా కాలినడక గస్తీ వల్ల ప్రజలతో నేరుగా మాట్లాడే అవకాశం లభించడం ద్వారా పోలీసులకు స్థానిక పరిస్థితులపై స్పష్టమైన అవగాహన ఏర్పడుతోందని పోలీసులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలతో సన్నిహిత సంబంధాలు ఏర్పడటం వల్ల ముఖ్య సమాచారం త్వరగా అందుకునే వీలుందన్నారు. ప్రజల భద్రత కేవలం పోలీసుల బాధ్యతే కాదు, పౌరుల సహకారం కూడా అంతే ముఖ్యం. మీ పరిసరాల్లో ఏవైనా అనుమానాస్పద పరిస్థితులు కనిపిస్తే వెనుకాడకుండా పోలీసులకు సమాచారం అందించండి. దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి సమయాల్లో పోలీసులు నిర్వహిస్తున్న ఈ ఫుట్ ప్యాట్రోలింగ్ సరికొత్త ఒరవడిని సృష్టించింది.

# కొత్తగూడెం నగరపాలక సంస్థలో 18వ డివిజన్‌లో శుభ్రత కార్యక్రమం





కొత్తగూడెం, మార్చి 5: (తెలంగాణ పత్రిక)

గురువారం ఐదవ తారీఖున కొత్తగూడెం నగరపాలక సంస్థ 18వ డివిజన్ పంజాబ్ గడ్డలో కార్పొరేటర్ కంచర్ల హిమాశ్రీ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కంచర్ల జమలయ్య, వార్డ్ ఆఫీసర్ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది మరియు వార్డు అభివృద్ధి కమిటీ సభ్యులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా డివిజన్‌లో పెరిగిన పిచ్చి చెట్లను తొలగించడంతో పాటు కాలువలను శుభ్రం చేయించారు. వార్డులో నెలకొన్న సమస్యలను స్థానిక ప్రజలను అడిగి తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మున్సిపల్ శానిటేషన్ సిబ్బంది ప్రతిరోజూ విధులకు హాజరై వార్డును పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. శానిటేషన్ జవాన్ ప్రభుదాసుకు ప్రత్యేకంగా మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పాటి మోహన్రావు, మండల రాజేశ్వర రావు, వార్డు అభివృద్ధి కమిటీ సభ్యులు మధు, కృష్ణ, మన్నెంపెల్లి నిఖిల్, చాట్లపల్లి భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# మేయర్‌ను కలిసిన మాదిగ ఐక్య వేదిక నాయకులు

**- సుజాతనగర్‌లో అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలంటూ వినతి**

కొత్తగూడెం, మార్చి 5:( తెలంగాణ పత్రిక)

ఇటీవల జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో 20వ డివిజన్ నుంచి కార్పొరేటర్‌గా గెలిచి కొత్తగూడెం నగరపాలక సంస్థ మేయర్‌గా బాధ్యతలు స్వీకరించిన మూడు గణేష్‌ను సుజాతనగర్ మాదిగ ఐక్యవేదిక మండల నాయకులు గురువారం ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సుజాతనగర్ కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరుతో కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని కోరుతూ మేయర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తమ మండల ప్రాంతానికి చెందిన సామాన్య వర్గానికి చెందిన వ్యక్తి, ఒకప్పుడు ఆటో కార్మికుడిగా పనిచేసిన మిత్రుడు మేయర్ స్థాయికి ఎదగడం గర్వకారణమని పేర్కొన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం, అందులోని రిజర్వేషన్ల వల్లే ఇది సాధ్యమైందని తెలిపారు. సిపిఐ అధినాయకత్వం గణేష్‌ను ఎంపిక చేయడం అభినందనీయమని అన్నారు. సుజాత నగర్ మండల పరిధిలోని నాలుగు డివిజన్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని మేయర్‌ను కోరారు. పిన్న వయసులోనే కొత్తగూడెం మొదటి మేయర్‌గా బాధ్యతలు చేపట్టిన గణేష్ రాబోయే రోజుల్లో మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. మేయర్ మూడు గణేష్ స్పందిస్తూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం, రిజర్వేషన్ల ద్వారానే తాను మేయర్



అయ్యానని పేర్కొన్నారు. అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ ఏర్పాటు కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఐక్యవేదిక మండల అధ్యక్షుడు వేల్పుల భాస్కర్, కార్యదర్శి గుండేటి వెంకట రాములు, ఉపాధ్యక్షుడు కత్తి బాలకృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ దామెర్ల సర్వేశ్, సహాయ కార్యదర్శులు కేసుపాక వెంకటేశ్వర్లు, గుండేటి ఆదినారాయణ, గౌరవ సలహాదారులు కొండ్రు వెంకటేశ్వర్లు, కాకటి బాబు, ప్రత్యేక ఆహ్వానితులు మంద రాజు, మురిపిటి నాగేష్, గుండేటి గోపయ్య, కాకటి తిరుపతిరావు, మండల నాయకులు మంద చంటి, పెంబుల నరసింహారావు, మురిపిటి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణం త్వరిత గతిన పూర్తి చేయాలి





**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ఏటూరునాగారం, మార్చి 05 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణం పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ ఇంచర్ల శివారు లోని ఎర్రి గట్టమ్మ వద్ద నిర్మిస్తున్న ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ భవన నిర్మాణ పనులు అత్యంత నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎలక్ట్రిసిటీ, ఫ్లోరింగ్, పెయింటింగ్ తదితర పనులను వేగంగా పూర్తి చేయాలని నిర్మాణ పనులలో నిర్లక్ష్యం వహించకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈఈ అజయ్ కుమార్, డి ఈ లింగ రెడ్డి, గుత్తేదారు కృష్ణ , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సాధ్యమైనంత త్వరగా ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేయాలి





**- గృహ ప్రవేశానికి సిద్ధం చేయాలి**
**- కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**- సిరిసిల్లలో పలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పరిశీలన**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 05, తెలంగాణ పత్రిక

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సాధ్యమైనంత త్వరగా నిర్మాణాలు పూర్తి చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని నాలుగో వార్డులో ఎలిగేటి రూపిక, కొండబత్తిని పండరి, కొయ్యాడ మానస ఇందిరమ్మ ఇళు ్లు నిర్మించుకుంటుండగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్ గురువారం పరిశీలించారు. ఇందిరమ్మ ఇల్లు ఎప్పుడు మొదలు పెట్టారో ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, త్వరితగతిన ఇళ్లు పూర్తి చేసుకోవాలని పిలుపు నిచ్చారు. గృహ ప్రవేశానికి సిద్ధం చేయాలని సూచించారు. హౌసింగ్. మున్సిపల్ అధికారులు ఇండ్ల నిర్మాణాల ఫోటోలు ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు.సమావేశంలో హౌసింగ్ పీడీ సాజిద్, తహసీల్దార్ మహేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

**ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్**

ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకస్మిక తనిఖీ చేశారు. సిరిసిల్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్ పరీక్ష కేంద్రంలో కలెక్టర్ తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు, కనీస వసతుల కల్పనను పరిశీలించి, అధికారులతో మాట్లాడారు. పరిశీలనలో తహసీల్దార్ మహేష్ కుమార్, అధ్యాపకులు, సిబ్బంది ఉన్నారు.

# సిరిసిల్ల జిల్లాలో మార్చి 6 నుండి 99 రోజుల 'ప్రగతి ప్రణాళిక' యాక్షన్ ప్లాన్

**- ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో భాగస్వామ్యం అవ్వండి**



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 05, తెలంగాణ పత్రిక

తెలంగాణ ప్రభుత్వం మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామీణ ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి ఫలాలను అందించడానికి యువజన సంఘాలు, మహిళా సంఘాలు, అంబేద్కర్ సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, ట్రస్టులు, సేవా సంస్థలు, విద్యార్థులు, యువత భాగస్వామ్యం అవ్వాలని భారత్ నిర్మాణం వాలంటరీ రాష్ట్ర యువజన సంఘాల నాయకులు వేముల మార్కండేయులు పిలుపునిచ్చారు.యువత, విద్యార్థులు కెరీర్ గైడెన్స్, జాబ్ మేళాలు, కుట్టు శిక్షణా కేంద్రాలు, ఉపాధి పథకాలలో శిక్షణ పొందాలని కోరారు. గ్రామాల అభివృద్ధి కోసం యువజన సంఘాలు, మహిళా సంఘాలు, అంబేద్కర్ సంఘాలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి యువజన సంఘాలు, మహిళా సంఘాలు, అంబేద్కర్ సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు భాగస్వామ్యం అవ్వాలని కోరారు.

# రెండు రోజుల్లో ఇసుక ప్రారంభం కాకపోతే గొల్లపల్లి బస్టాండ్ లో ధర్నా చేస్తాం: సర్పంచ్ కొండా రమేష్ గౌడ్

**- ఆగిన ఇందిరమ్మ ఇండ్లు, ప్రభుత్వ భవనాలు, ప్రైవేటు ఇండ్లు**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 05, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలో సుమారు నెలరోజులుగా ఇసుక పర్మిషన్లు లేక, ఇందిరమ్మ ఇండ్లు, ప్రభుత్వ భవనాలు, ప్రైవేట్ ఇండ్లు నిలిచిపోయాయని గొల్లపల్లి సర్పంచ్ కొండ రమేష్ తెలిపారు. వివరాల్లోకి వెళితే గొల్లపల్లి సర్పంచ్ కొండ రమేష్ మాట్లాడుతూ గత నెల రోజులుగా మండలంలో ఇసుక రావడంలేదని ఇసుక లేక ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, కాంట్రాక్టర్లు, ప్రైవేటు ఇండ్ల యజమానులు లబోదిబోమంటున్నారని తెలిపారు, కొండ రమేష్ గౌడ్ పలుమార్లు మండల తాసిల్దార్ కు విన్నవించిన రేపు, మాపు అంటూ కాలం గడుపుతున్నారని, అనేకమంది డిడిలు పెండింగ్లో ఉన్నాయని, బొప్పాపూర్ హైస్కూలు సందర్శనకు వచ్చిన కలెక్టర్కు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని తెలిపారు, రెండు రోజులలో ఇసుకకు పర్మిషన్ ఇవ్వకపోతే గొల్లపల్లి బస్టాండ్ వద్ద గ్రామస్తులతో, నాయకులతో కలిసి ధర్నా చేస్తామని పిలుపునిచ్చారు,ఇసుక సూరులు గొల్లపెల్లికి రెండు వేలకు ఇసుకను గతంలో విక్రయించగా, అధికారుల అండదండలతో 3000 నుంచి 4000 రూపాయలు తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, అధికారులు గ్రామానికి స్కేల్ రూపకంగా ఇసుకను అమ్మేలా చర్యలు తీసుకోవాలని అధిక ధరలకు ఇసుకను విక్రయిస్తే ధర్నాకు పూనుకుంటామని తెలిపారు.

# రాజ్యాధికారం లేని కులము కనుమరుగు

**- ముదిరాజ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి అబ్రబోయిన స్వామి**



కామారెడ్డి ,మార్చి 5, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

రాజ్యాధికారం సాధించని సామాజిక వర్గం కనుమరుగవుతుందని ముదిరాజ్ సంఘం కార్యదర్శి అబ్రబోయిన స్వామి అన్నారు. గురువారం కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం సంగమేశ్వర గ్రామంలో జరిగిన ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. గత సర్పంచ్ మున్సిపల్ ఎన్నికల్లో ముదిరాజులు ఎన్నడూ లేని విధంగా మెరుగైన ఫలితాలు సాధించి ప్రజా ప్రతినిధులుగా ఎన్నుకోబడ్డారని తెలిపారు. ముది రాజులు సమస్యలు పరిష్కరించుకుంటూ పోరాడితేనే ఆర్థిక సామాజిక రాజకీయ మనుగడ సాధ్యమని అన్నారు ఈ సమావేశంలో గ్రామ అధ్యక్షులు కృష్ణమూర్తి గ్రేట్ కుమార్ గరిగంటి భూపాల్ గరిగంటి స్వామి ఆకుల స్వామి నేల బాలయ్య గరిగంటి స్వామి గరిగంటి నర్సింలు పాండు అధ్యక్షులు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్క జొన్న రైతుల బకాయిలు వెంటనే చెల్లించాలి

– రైతు భరోసా డబ్బులు వెంటనే బ్యాంకు ఖాతాలో జమ చేయాలి
– రైతు సంఘం జిల్లా కార్యదర్శి దశరథ్ డిమాండ్



కామారెడ్డి, మార్చి 5, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా సదాశివ్ నగర్ మండలంవజ్జపల్లి గ్రామంలో గురువారం రైతులు ఆందోళన కార్యక్రమం నిర్వహించారు మరియు రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ ధర్నాలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి పబ్బ దశరథం వజపల్లి గ్రామ సర్పంచ్ రాధాబాయి శ్యామరావు గారు, ఎర్రం స్వామి, నాగేష్, గజే చిన్నన్న శివ, సాయిలు, లింగాల సాయిలు జగ్గా రాములు, సాకలి మైపాల్ తదితరులు పాల్గొన్నారు మార్చు 15 లోపల బకాయిలు చెల్లించకుంటే హైవే రోడ్డుపైన ధర్నాకు దిగుతామని అన్నారు రైతు భరోసా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు లేకుంటే ధర్నా ఉధృతం అవుతుందని రైతు సంఘం తరఫున రైతుల తరఫున రైతు సంఘం జిల్లా కార్యదర్శి హెచ్చరించారు.

## టేక్ రియల్ లో భారతీయ కిసాన్ సంఘ్ జండా ఆవిష్కరణ



కామారెడ్డి, మార్చి5, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లాటేక్రియాల్ గ్రామంలో గురువారం భారతీయ కిసాన్ సంఘ్ జెండా ఆవిష్కరించడం జరిగింది. కామారెడ్డి మండల అధ్యక్షుడు కోమిరెడ్డి చిన్న అంజయ్య మాట్లాడుతూ రైతులకు యూరియా ఆన్లైన్ చేయడం వల్ల చాలా ఇబ్బంది పడుతున్నారు. వెంటనే ఆన్లైన్ తొలగించాలి. అలాగే మక్కలు కొనుగోళ్ల విషయంలో కూడా ఇప్పటివరకు డబ్బులు రాలేవు అలాగే రైతు భరోసా కూడా రాలేదు, వడ్ల కొనుగోలు విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలి వడ్లు కొనుగోలు చేసిన తర్వాత రసీదు తప్పనిసరిగా తీసుకోవాలి. అలాగే గ్రామంలో ఉన్న ఆర్మీ జవాన్లను, ఉత్తమ రైతులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొమిరెడ్డి చిన్న అంజయ్య , గ్రామ అధ్యక్షుడు కొత్తపల్లి స్వామి, కౌన్సిలర్ లలిత చిట్టిబాబు, సలహాదారులు రమేష్, రాజయ్య, రైతులు కార్యవర్గం సభ్యులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ నిమిత్తమై సకాలంలో బి పాజిటివ్ రక్తం అందజేత

– ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు



కామారెడ్డి ,మార్చి 5, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన ఇంతియాజ్ (43) కు ఆపరేషన్ నిమిత్తమై బి పాజిటివ్ రక్తం అవసరం కావడంతో ఐవిఎఫ్ సేవాదళ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు సాయి కృష్ణ సహకారంతో బి పాజిటివ్ రక్తాన్ని రక్తదాత నర్సయ్య సకాలంలో రక్తాన్ని అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి కావలసిన రక్తాన్ని అందజేయడం కోసం నిరంతరంగా కృషి చేస్తున్నామని,రక్తదాతలు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి ప్రాణదాతలుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.రక్తదాత నర్సయ్య, సేవాదళ్ అధ్యక్షులు సాయి కృష్ణ కు అభినందనలు తెలియజేశారు.

# గొల్లపల్లి గ్రామాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





కామారెడ్డి, మార్చి 5, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గ శీరామిరెడ్డి మండలం గొల్లపల్లి గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను గురువారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులు మెరుగు లక్ష్మి, రాజయ్యలు నిర్మించుకుంటున్న ఇంటి పనుల పురోగతిని కలెక్టర్ పరిశీలించి, నిర్మాణం పనులు నాణ్యతగా, త్వరితగతిన పూర్తి చేయాలని, ఉగాది లోగా ప్రారంభోత్సవం నకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధిదారులకు అందుతున్న సౌకర్యాల గురించి ఆరా తీశారు. అనంతరం గొల్లపల్లి గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ పాఠశాలలోని వంటగదిని పరిశీలించారు. విద్యార్థుల కు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందిస్తున్న తీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు రాగి జావా అందిస్తున్నారా అని ఆరా తీశారు. విద్యార్థులకు పోషకాహారం అందేలా ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వహణ, విద్యార్థుల హాజరు, మౌలిక వసతుల పై కలెక్టర్ వివరాలు తెలుసుకున్నారు. పాఠశాలల్లో పరిశుభ్రత, నాణ్యమైన ఆహారం, విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థుల అభ్యాస సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులకు నోట్ బుక్స్ ను అందించి అవసరమైన సూచనలు ఇచ్చారు. అనంతరం విద్యార్థులతో లెక్కలు చేయించి, ఇంగ్లీష్ పాఠాలను చదివించారు. విద్యార్థులు చురుకుగా పాల్గొని మంచి ప్రతిభ కనబర్చినందుకు కలెక్టర్ వారిని అభినందించారు. విద్యార్థులు పాఠాలను బాగా అభ్యసించి మంచి ఫలితాలు సాధించాలని, ఉపాధ్యాయులు విద్యార్థులలో అభ్యాస నైపుణ్యాలను మరింతగా పెంపొందించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వీణ, తహసిల్దార్, హౌసింగ్ పిడి విజయపాల్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# “సేవాలాల్ మహారాజ్ జయంతిని జయప్రదం చేయండి!

కామారెడ్డి ,మార్చి 5, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

పీడిత వర్గాల సమానత్వం కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ అని కామారెడ్డి జిల్లా బంజారా నాయకులు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..సేవాలాల్ మహారాజ్ బంజారాల ఆరాధ్య గురువుగా నిలిచారని,తన జీవితాన్ని సమాజ సేవకు అంకితం చేశారని అయన జయంతి వేడుకలను శనివారం జిల్లా కేంద్రంలోని జగదాంబమాత, సేవాలాల్ ఆలయ ప్రాంగణంలో అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పీడిత వర్గాల ఆత్మగౌరవాన్ని పెంపొందించేందుకు కృషి చేసిన సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలకు జిల్లా నలుమూలల నుంచి ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సూచించారు.ఈ ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ జిల్లా అధ్యక్షులు సురేందర్ రాథోడ్,ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ నాయక్,లంబాడా హక్కుల పోరాట సమితి అధ్యక్షులు గణేష్ నాయక్,ఏఐబీఎస్ రాష్ట్ర ప్రధాన



కార్యదర్శి మోతిసింగ్, ఏఐబిఎస్ రాష్ట్ర నాయకులు ప్రతాప్ సింగ్,జిల్లా యూత్ అధ్యక్షులు శంకర్ నాయక్,సర్పంచ్ సదర్ నాయక్,ఏఐబిఎస్ టౌన్ అధ్యక్షులు దేవునాయక్, మాచారెడ్డి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నౌసిలాల్, ఆనంద్,రెడ్డి నాయక్,లస్కర్,నవీన్,మోతిరం,మదన్,విజయ్ తదితరులు ఉన్నారు.

# ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్





భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మార్చి 5

గురువారం ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ అంకిత్ ఐఏఎస్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎం భద్రతకు సంబంధించి మూడు నెలలకు ఒకసారి తనిఖీ చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా గురువారం ఈవీఎం గోడౌన్ ను సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ పరిశీలనలో భాగంగా ఈవీఎం, వీవీ ప్యాట్లు ఉన్న గదిని, సీసీ కెమెరా గదిలో కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం ఆయన గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవరిని లోపలికి అనుమతించరాదని అధికారులకు సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. అనంతరం తనిఖీ రిజిస్టర్లు సంతకం చేశారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట కొత్తగూడెం తాసిల్దార్ పుల్లయ్య ఎన్నికల సూపర్డెంట్ రంగ ప్రసాద్, డి ఎల్ ఎం టి సాయికృష్ణ, పొలిటికల్ పార్టీ నోముల రమేష్ బిజెపి, కాంగ్రెస్ పార్టీ, జయ శ్రీలక్ష్మి, హమ్ ఆప్ ది పార్టీ రాంబాబు, సిపిఎం పార్టీ ఎల్ బాలరాజు, ఏ సత్యనారాయణ ఎన్నికల సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు తమ భవిష్యత్తుకు తామే పునాది వేసుకోవాలి



– మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి సూచన

కొత్తగూడెం ఆర్సి మార్చ్ 05 (తెలంగాణ పత్రిక)

బయటికి వెళ్లి మణుగూరులోని సింగరేణి ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. కళ్యాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రవీందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా డిఎస్పి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తమ భవిష్యత్తుకు తామే పునాది వేసుకోవాలని, జీవితంలో ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా, విచక్షణతో ఎదుర్కొనే నైపుణ్యం పెంపొందించుకోవాలని సూచించారు. యౌవన దశలో హార్మోన్ల మార్పులు, సామాజిక మాధ్యమాల ప్రభావం వల్ల చెడు అలవాట్లకు లోనయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అలాంటి దుర్వ్యసనాలకు దూరంగా ఉండి చదువుపైనే దృష్టి సారించాలని కోరారు. దుర్వ్యసనాల వల్ల సమాజంలో జరుగుతున్న అనర్థాలను ఉదాహరణలతో వివరించారు. మైనర్ విద్యార్థులు వాహనాలు నడపడం చట్టవిరుద్ధమని, అలా చేస్తే తల్లిదండ్రుల పై



కూడా కేసులు నమోదయ్యే అవకాశం ఉందని స్పష్టం చేశారు. అనంతరం విద్యార్థులు అడిగిన వివిధ ప్రశ్నలకు సమగ్రంగా సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు ఎం. వేణు, మస్తానయ్య, లలిత మమత, రాజా సింహ, దయానంద్, స్రవంతి, కళ్యాణ్, రజిత తదితరులు పాల్గొన్నారు.

# సుంకినిలో డ్వాక్రా భవనానికి భూమి పూజ

- సర్పంచ్ సిందే సాజి పటేల్

పోతంగల్ తెలంగాణ పత్రిక మార్చి 5.

పోతంగల్ మండలంలోని సుంకిని గ్రామంలో డ్వాక్రా పొదుపు సంఘాల మహిళ భవనం కోసం గ్రామ సర్పంచ్ తో పాటు స్థానిక నాయకులు కలసి భూమి పూజ చేశారు. ఈ భవనం ఎన్ ఆర్ జి ఎస్ నిధుల ద్వారా 10 లక్షల వ్యయంతో నిర్మాణం చేపట్టడం జరుగుతుందని సర్పంచ్ సాజీ పటేల్ తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామాలలో భవనాల కొరకు నిధులను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడు తూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డికి డ్వాక్రా పొదుపు సంఘాల భవనం నిర్మాణంకు నిధులను మంజూరు చేసినందుకుగాను గ్రామ పంచాయితీ పాలకవర్గ సభ్యులతోపాటు డాక్రా మహిళ సంఘాల కమిటీ సభ్యుల తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ సాయిలు సర్పంచ్ సాజి పటేల్ ఉమ్మడి మండలాల ఏఎంసి చైర్మన్



గాయక్వాడ్ హనుమంతు గంగాధర్ మహారాజ్ మాజీ ఎంపీటీసీ హనుమంతరావు పటేల్ పార్టీ అధ్యక్షులు బాబు పటేల్ మలిగొండ శంకర్ చంద్రకాంత్ మురళి గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పుష్కర ఘాట్ లను సందర్శించిన ములుగు జిల్లా ఎస్పీ కేకాన్ సుధీర్ రామనాథ్





ఏటూరునాగారం, మార్చి05 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

స్నాన ఘట్టాల ఏర్పాటు, ట్రాఫిక్ నిర్వహణ, పార్కింగ్ స్థలాల ఏర్పాటు,స్నాన గట్టాల వద్ద భద్రతా ఏర్పాట్ల పై పరిశీలన.రానున్న గోదావరి పుష్కరాల సందర్భం గా భక్తులకు అవసరమైన భద్రతా ఏర్పాట్లను సమీక్షించేందుకు ములుగు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ కేకాన్ సుధీర్ రామనాథ్ ఈరోజు ములుగు జిల్లాలోని ప్రధాన స్నాన ఘాట్‌లను పరిశీలించారు. మంగపేట మండలంలోని చుంచుపల్లి, పొడుమూరు ఘాట్‌లతో పాటు ఏటూరునాగారంమండలంలోని రామన్నగూడెం, ముల్లకట్ట స్నాన ఘాట్‌ల వద్దకు వెళ్లి అక్కడి పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలిం చారు. ఈ సందర్భంగా సంబంధిత పోలీసు అధికారులు మరియు ఇతర శాఖల అధికారులతో ఎస్పీ గారు సమావేశమై గతంలో జరిగిన జాతరల సమయంలో అమలు చేసిన పార్కింగ్, ట్రాఫిక్ నిర్వహణ, భక్తుల భద్రత, నదీ తీరంలో భద్రతా ఏర్పాట్లు వంటి అంశాలపై చర్చించారు. గోదావరి పుష్కరాల సమయంలో పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చే అవకాశం ఉన్నందున ముందస్తు ప్రణాళికతో ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ స్థలాలు, నది వద్ద భద్రతా చర్యలు, భక్తుల రద్దీ నియంత్రణ వంటి అంశాలను సమర్థవంతంగా అమలు చేయాలని సంబంధిత అధికారులకు ఎస్పీ సూచించారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సురక్షితంగా పుష్కర స్నానాలు చేయడానికి అన్ని శాఖల సమన్వయంతో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపడుతున్నారు.

# మెరుగైన వైద్య చికిత్స అందించాలి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.





- విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు.

ఏటూరునాగారం, మార్చి05 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. వైద్య అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అత్యవసర పరీక్ష గది, వృద్ధాప్య వార్డు, పెడియాట్రిక్ వార్డు, ల్యాబొరేటరీలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రిలోని ఎన్ని విభాగాలు ఉన్నాయని, ఎంత మంది డాక్టర్‌లు ఉన్నారని, ఎంత మంది సిబ్బంది ఉన్నారని సంబంధిత అధికారులను అడిగి తెలుసు కున్నారు. ప్రతిరోజు సగటున ఎంతమంది ఇన్ పేషెంట్ గా అడ్మిట్ అవుతున్నారని తెలుసు కున్నారు. ఆసుపత్రిలో ఉన్న వార్డులను కలియ తిరిగారు. ఇన్ పేషెంట్ తో కలెక్టర్ మాట్లాడుతూ వైద్య సిబ్బంది మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారా, మంచి ఆహారం పెడుతు న్నారా అని ఆరా తీశారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. అవసరమైన ఔషధాలు అన్ని అందుబాటులో ఉన్నాయా అని ఆరా తీశారు. గడువు ముగిసిన మందులను చెక్ చేయాలన్నారు. పేషెంట్లకు మందులు ఇచ్చే ముందు ఒకటికి రెండుసార్లు చెక్ చేయాలని సూచించారు. పేషంట్లకి అవసరమైన అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే గర్భిణీ స్త్రీలకు వివిధ రకాల టెస్టులను ప్రభుత్వ ఆసుపత్రిలోనే చేయాలన్నారు. గర్భిణీ స్త్రీలకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంచాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించాలని, సమయ పాలన పాటించాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు హెల్త్ ప్రొఫైల్ చెక్ చేయాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, వైద్యులు, సిబ్బంది అందరూ అంకితభావంతో బాధ్యతాయుతం గా విధులు నిర్వర్తించాలని అన్నారు. ఆసుపత్రిలోని అన్ని విభాగాలను, పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.నిర్మాణంలో ఉన్న అదనపు గదుల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణం పనులను త్వరగా పూర్తి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్. చంద్రశేఖర్, డాక్టర్స్ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వేం నరేందర్ రెడ్డి కి రాజ్యసభ సీటు ఖరారు

- బాణాసంచా పేలుస్తూ, సీట్లు పంచుతూ, ఆనందం వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు
- గూడూరు మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి ఆధ్వర్యంలో

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం- మార్చి 05. (తెలంగాణ పట్టిక ప్రతినిధి):



మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలో వేం నరేందర్ రెడ్డి కి రాజ్యసభ సీటు వచ్చిన శుభ సందర్భం లో, గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి ఆధ్వర్యంలో బాణాసంచాలు కాలుస్తూ, స్వీటు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, మాజీ ఎంపీపీ, మాజీ సర్పంచ్ నూనావత్ రమేష్ నాయక్, రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎండి. యాకుబ్ పాషా, వెంగంపేట మాజీ సర్పంచ్, నేటి ఉప సర్పంచ్ కట్ల భవాని విష్ణు, మండల సీనియర్ నాయకులు కన్నబోయిన వెంకన్న, కోరే కుమార్ స్వామి, బ్లాక్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ పెసరి శివ, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు తండా యాకాంబ్రం, మాజీ వార్డు సభ్యుడు హెచ్ శివ, గోపగాని యాదగిరి గౌడ్, మండల మల్లేష్, బద్రీనాథ్, హరి నాయక్, నూనావత్ శ్రీను, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో పశువుల దాహాన్ని తీర్చే నీటి కొట్టం పరిస్థితి.


- తక్షణమే గ్రామాలలో ఊరికి ఇరువైపులా ఉన్న నీటికొట్టాలను మరమ్మత్తులు చేపట్టాలి
- మండల సిపిఎం పార్టీ డిమాండ్



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 05, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండల కేంద్రం మరియు చుట్టుపక్కల గ్రామాల పశువుల దాహాన్ని తీర్చే నీటి కొట్టాలను యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టి పశువుల దాహాన్ని తీర్చే విధంగా సమస్యను పరిష్కరించాలని గ్రామాల సర్పంచ్లు, మరియు మండల అధికార యంత్రాంగం చర్యలు తీసుకొని గ్రామాల రైతులకు అందుబాటులో ఉండే విధంగా తక్షణమే నీటి కొట్టాల సమస్యలు పరిష్కరించాలని సిపిఎం పార్టీ మండల పక్షాన డిమాండ్ చేయడం జరుగుతుంది. అలాగే మండల కేంద్రంతో పాటు, మేజర్ గ్రామపంచాయతీలను గుర్తించి ప్రతి గ్రామంలో ఊరికి అన్ని వైపులా లేని గ్రామాల్లో నూతనంగా తక్షణమే కొత్తగా నీటి కొట్టాలను నిర్మించి పశువుల దాహాన్ని తీర్చుడానికి అందుబాటులోకి తేవాలని ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కన్వీనర్, గురి జాల శ్రీధర్ పత్రిక ముఖంగా డిమాండ్ చేయడం జరుగుతుంది.

## ఏఐటిటి (సీటీఎస్) ప్రత్యేక పరీక్షలకు దరఖాస్తుల ఆహ్వానం


పత్రిక ప్రకటన
ఐ.టి.ఐ.కోర్సులలో Private అభ్యర్థి గా AITT (CTS) దరఖాస్తు చేసుకొనుటకు చివరి తేది: 15-03-2026
అర్హతలు:
2. Category-I: Ex-Trainees (successful pass-outs) of ITI.
3. Category-II: Ex-Trainees (successful pass-outs) and current trainees under CoE scheme.
4. Category-III: SCVT candidates (admitted till august 2018 session)
5. Category-IV: Other candidates (candidate not falling in any of the above 3 categories, including SCVT trainees enrolled from admission session 2019 onwards.

కొత్తగూడెం అర్బి, మార్చి 05 తెలంగాణ పత్రిక

కొత్తగూడెంలోని ప్రభుత్వ ఐటీఐలో ప్రైవేట్ అభ్యర్థులుగా అఖిల భారత వృత్తి శిక్షణ పరీక్ష (ఏఐటిటిసీటీఎస్) రాయదలచిన వారికి దరఖాస్తులు ఆహ్వానిస్తు న్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ మార్చి 15, 2026 సాయంత్రం 5 గంటల వరకు అని పేర్కొన్నారు. జాతీయ వృత్తి శిక్షణ మండలి మార్గదర్శకాల ప్రకారం అర్హత గల అభ్యర్థులు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాల కోసం ఐటీఐ కార్యాలయాన్ని సంప్రదించాలని తెలిపారు. 21 సంవత్సరాలు నిండిన వారు ప్రైవేట్ అభ్యర్థులుగా దరఖాస్తు చేసుకోవచ్చు. ఐటీఐ ఉత్తీర్ణులైన మాజీ శిక్షణార్థులు, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ పథకం కింద శిక్షణ పొందుతున్న వారు, ఆగస్టు 2018 వరకు ప్రవేశం పొందిన ఎస్‌సీవీటీ అభ్యర్థులు మరియు 2019 ప్రవేశాల నుండి ఎస్‌సీవీటీ శిక్షణార్థులు కూడా అర్హులని తెలిపారు. అభ్యర్థులు తమ విద్యార్హత ధృవపత్రాలు, ఆధార్ కార్డు, ఫోటోలు తదితర పత్రాలతో కార్యాలయాన్ని సంప్రదించాలని, గడువు తేదీకి ముందే దరఖాస్తు పూర్తి చేసుకోవాలని ప్రిన్సిపాల్ విజ్ఞప్తి చేశారు.

## మక్కల డబ్బులురాక హరిగోసలు పడుతున్న అన్నదాతలు

- మొక్కజొన్న డబ్బులను వెంటనే చెల్లించాలని రైతన్నల ధర్నా
- అధికారుల నిర్లక్ష్యమే దీనంతటికి కారణం అంటున్న రైతన్నలు




పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- మార్చి 05. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):

మహబూబాబాద్ జిల్లా, గంగారం మండలం పెద్ద ఎల్లాపురంలో మొక్కజొన్న ధాన్యం విక్రయించి రెండు నెలలు దాటినా? రైతులకు అందని నగదు. రోడ్డుపై బైటాయించిన రైతులు. 234 మంది రైతులు, వారి ధాన్యానికి సుమారు 5 కోట్ల చెల్లింపులు నిలిచిపోవడంతో, తదుపరి పంటకు పెట్టుబడి లేక, తెచ్చిన అప్పులకు వడ్డీలు పెరిగిపోతున్నాయని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ లో జరుగు తున్న అక్రమాల వల్లే, తమ డబ్బులు ఆగిపోయాయా? అధికారుల నిర్లక్ష్యమా. వెంటనే ప్రభుత్వం స్పందించి, పెండింగ్‌లో ఉన్న బకాయిలను విడుదల చేయాలని, గంగారం మండల రైతులు అందరూ డిమాండ్ చేస్తున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రముఖులు

- బీసీ విద్యార్థి సంఘం నాయకుల ఆశీస్సులు



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 05, తెలంగాణ పత్రిక

హైదరాబాద్‌లో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ కంచర్ల రవి గౌడ్ అన్న కూతురు వివాహ వేడుకకు విచ్చేసిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు విక్రమ్ గౌడ్ మరియు ఇతర ప్రముఖ నాయకులు నూతన వధూవరులు సాయికిరణ్ దివ్యవాణి దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామపంచాయతీ గంభీరావుపేట్ మాజీ సర్పంచ్ పాపగారి భూలక్ష్మి శంకర్ గౌడ్ కూడా పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ఒక వ్యక్తి అరెస్ట్, ట్రాకర్ సీజ్,రిమాండ్ కు తరలింపు


సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 05, తెలంగాణ పత్రిక



ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఆలకుంట రాజు,తండ్రి రాములు, వయసు 41 సంవత్సరాలు, కులం వడ్డెర గ్రామం తిమ్మాపూర్ అను నతని ట్రాకర్ ను గురువారం పట్టుకొని ఎల్లారెడ్డి పేట ఎస్సై కే రాహుల్ రెడ్డి కేసు నమోదు చేసి, అట్టి ట్రాక్టర్ డ్రైవర్ అయిన ఆలకుంట రాజును అరెస్టు చేసి మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా మేజిస్ట్రేట్ 14 రోజుల జ్యూడిషల్ రిమాండ్కు పంపనైనది. ఎవరైనా ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేసినట్లయితే వారిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై కే రాహుల్ రెడ్డి హెచ్చరించినారు.

## వేములవాడలో ఘనంగా సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ ప్రథమ వార్షికోత్సవం

- కౌన్సిలర్లు, ప్రముఖులు, పత్రిక విలేకరులకు సన్మాన కార్యక్రమం
- రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యేల్ల పోశెట్టి ఆత్మీయ సత్కారం



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 05, తెలంగాణ పత్రిక

వేములవాడలో సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రముఖులు మరియు పత్రిక విలేకరులను ట్రస్ట్ సభ్యులు శాలువాలు కప్పి స్మారక చిహ్నాలతో ఘనంగా సత్కరించారు.సమాజ సేవే లక్ష్యంగా ట్రస్ట్ పనిచేస్తూ పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ సభ్యులు తెలిపారు. గత ఏడాది కాలంగా ప్రజలకు ఉపయోగపడే కార్య క్రమాలను చేపట్టామని, భవిష్యత్తులో కూడా సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉద్యమ కళా కారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యేల్ల పోశెట్టి, వేములవాడ కౌన్సిలర్లు ఇప్పపూల అజయ్, తోట రాజు తో పాటు ట్రస్టు నిర్వాహకులు పిల్లి బాబూరావు, ఎద్దండి రాజు, దూలం భూమేష్ గౌడ్, బోడిగే రాజు, వేముల సతీష్, నందగిరి సత్యం, వాసల హరిప్రసాద్ , గొట్టే నవీన్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ట్రస్ట్ సభ్యులు, స్థానిక ప్రముఖులు, పత్రిక విలేకరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన సర్పంచ్ మల్లు గారి పద్మ

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 5



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం స్థానిక గ్రామసర్పంచ్ మల్లు గారి పద్మ సందర్శించి, వైద్యులు వైద్య సిబ్బంది ప్రజలకు అందించే సేవలను గురించి వివరంగా అడిగి తెలుసుకుని ఆసుపత్రికి వచ్చే నిరుపేదలకు శ్రద్ధగా వైద్య సేవలు అందించాలని సిబ్బందిని కోరారుజఆరోగ్య కేంద్రానికి సంబంధించిన సమస్యలు ఉంటే ఎప్పటికప్పుడు తమ దృష్టికి తీసుకురావాలని సర్పంచ్ పద్మ తెలుపగా, విద్యుత్ దీపాల కొరత సమస్యను వైద్య సిబ్బంది తెలుపగా వెంటనే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. నూతన పిహెచ్సి భవన నిర్మాణం ప్రారంభానికి అధికార ప్రభుత్వ ప్రతినిధులతో మాట్లాడు తున్నామని త్వరలో ప్రారంభకార్యక్రమంకు ప్రయత్నిస్తు న్నామని,ప్రభుత్వ ఆసుపత్రి సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ మల్లు గారి పద్మ కోరారు.

# హెచ్. పి. వి టీకా -ఆడబిడ్డల భవిష్యత్తుకు రక్షణ కవచం.





- గర్భాశయ క్యాన్సర్ నివారణ
- హెచ్. పి. వి టీకా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి.
- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ఏటూరునాగారం, ఐటిడిఏ (ములుగు) మార్చి 05 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

హెచ్. పి. వి టీకా -ఆడబిడ్డల భవిష్యత్తుకు రక్షణ కవచమని, గర్భాశయ క్యాన్సర్ నివారణ, హెచ్. పి. వి టీకా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసు కోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తన ఛాంబర్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ పి.చంద్రశేఖర్, ఏరియా హాస్పిటల్ ఏటూరునాగారం సూపరిండెంట్ డాక్టర్ సురేష్ కుమార్‌లతో, గర్భాశయ క్యాన్సర్ నివారణకు హ్యూమన్ పాపిలోమస్ వైరస్ వ్యాక్సిన్ నిర్వహణ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, గర్భాశయ క్యాన్సర్ నివారణకు "హ్యూమన్ పాపిలోమా వైరస్ వాక్సిన్" ఒక మంచి అవకాశం అని, హెచ్. పి. వి టీకా -ఆడబిడ్డల భవిష్యత్తుకు రక్షణ కవచమని , ఈ టీకా గర్భాశయ క్యాన్సర్ ను దూరం చేయవచ్చునని తెలిపారు. గర్భాశయ క్యాన్సర్ నివారణ హెచ్పీవీ కార్యక్రమాన్ని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ ములుగు నందు ఈ నెల 8వ తేదీ నుండి ప్రారంభిస్తున్నామని,

ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు మాట్లాడుతూ, 14 సంవత్సరాలు అనగా సంవత్సరాలు 1-2-2011 నుండి 28-2-2012 సంవత్సరాలలో పుట్టిన తేదీ బాలికలు అర్హులని, ములుగు జిల్లాలో 3127 బాలికలు ఉన్నారని, సింగిల్ డోస్ టికా అని, బాలికలు వ్యాక్సినేషన్ కేంద్రానికి వచ్చేటప్పుడు ఐడి ప్రూఫ్ నిమిత్తం ఆధార్ కార్డు గాని బర్త్ సర్టిఫికేట్ గాని స్కూల్ అపార్ ఐడి కార్డు గాని తీసుకొని రావాలని దీనితోపాటు బాలికల తల్లిదండ్రుల అనుమతి ఉండాలని అల్పాహారము చేసి రావాలని వివరించారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ వి చంద్రశేఖర్ , ఏరియా హాస్పిటల్ ఏటూర్ నాగారం సూపరిండెంట్ డాక్టర్ సురేష్ కుమార్ ఎం అండ్ హెచ్ ఎన్ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీకాంత్ రాయిని గూడెం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగ అనేష్, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా రేణుక ఎల్లమ్మతల్లి దేవాలయం తృతీయ వార్షికోత్సవం



- ముఖ్య అతిథిగా పాల్గొన్న, సంగారెడ్డి జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ జి. అంజయ్య.

తెలంగాణ దినపత్రిక రాయికోడ్ మండలం, ప్రతినిధి, మార్చి 5 :

రాయికోడ్ మండలంలోని కర్చల్ గ్రామ పరిధిలోగల శ్రీ రేణుక ఎల్లమ్మతల్లి తృతీయ వార్షికోత్సవం గ్రామంలో ఆధ్యాత్మిక చైతన్యంతో పులకించిపోయింది. గ్రామంలో వెలసిన, శ్రీ రేణుక ఎల్లమ్మతల్లి దేవాలయం తృతీయ వార్షికోత్సవ వేడుకలను బుధవారం నాడు గ్రామస్తులు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా, కర్చల్ గ్రామంలో పండుగ వాతావరణం నెల కొంది. కనుల పండువగా బోనాల ఊరేగింపు ఉదయం నుండే ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. శ్రీ రేణుక ఎల్లమ్మతల్లి అమ్మవారికి మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలను సమర్పించారు. డప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకాల మధ్య గ్రామంలో బోనాల ఊరేగింపు కనులపండువగా సాగింది. గ్రామ పురవీధులన్నీ భక్తుల కోలాహలంతో సందడిగా మారాయి. శ్రీ రేణుక ఎల్లమ్మతల్లికి ప్రత్యేక అభిషేకాలు మందిరంలో నిర్వహించారు. భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.



అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, సంగారెడ్డి జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ జి. అంజయ్య దంపతులు పాల్గొని అమ్మ వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. మండల నాయకులు మాజీ సర్పంచుల పోరం అధ్యక్షులు. కుసునూర్ సతీష్ కుమార్ పాటిల్, మండల యూత్ మాజీ అధ్యక్షులు. సింగీతం ప్రభాకర్, తాలూకా కుర్మా సంఘం అధ్యక్షులు. సింగీతం రాజు కూర్మ, గ్రామ పెద్దలు ఈ వార్షికోత్సవ వేడుకల్లో, పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారితో పాటు, కర్చల్ గ్రామ గౌడ సంఘం పెద్దలు కల్పగురి కిష్టాగౌడ్, శంకరయ్య గౌడ్, రాంకిష్టాగౌడ్, యధాగౌడ్, శ్యామయ్య గౌడ్, శంకరయ్య గౌడ్, రామగౌడ్, ప్రభాకర్ గౌడ్, దుర్గా గౌడ్, అనంతరాం గౌడ్, శ్రీనివాస్ గౌడ్, విష్ణుగౌడ్, బాబాగౌడ్, రాజుగౌడ్, శేఖర్ గౌడ్, సంగమేశ్వర్ గౌడ్, మోహన్ గౌడ్ మరియు గ్రామ మాజీ సర్పంచ్ గంప చంద్రశేఖర్ సౌకరి, మాజీ ఎంపీటీసీ గాజుల బాబు కుమార్, సింగీతం సొసైటీ మాజీ చైర్మన్ నజీర్, రాయికోడ్ మండలం. రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం అధ్యక్షులు. కర్చల్ దాడువై పవన్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గాజుల ఫణి రాజ్, సొసైటీ డైరెక్టర్ పట్లోళ్ళ జైపాల్ రెడ్డి, బాగిలి వీరన్న సౌకరి, కప్పాలి అంజయ్య, అవుటి కృష్ణ, అవుసలి శ్రీనివాస్, యువకులు, ప్రజలు ఏకమై ఈ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా విజయవంతం చేశారు.

# ఆన్లైన్లోనే పౌర సేవల దరఖాస్తుల విచారణ : ఆర్డీవో ఎన్. వెంకటేష్





- జిపిఓలకు మీసేవ మొబైల్ యాప్ పై శిక్షణ : ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్.

ఏటూరు నాగారం, ఐటిడిఎ మార్చి 05 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

రాష్ట్రంలో పౌర సేవలను పారదర్శకంగా వేగవంతంగా అందించేందుకు ప్రభుత్వం నూతన విధానాన్ని అమల్లోకి తీసుకువచ్చింది. గ్రామ పాలనాధికారులు వినియోగించుకునే విధంగా ప్రత్యేక మొబైల్ అనువర్తనాలను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇకపై పౌర సేవల దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన, రెవెన్యూ సిబ్బంది నివేదికల సమర్పణ తదితర ప్రక్రియ మొత్తం ఆన్లైన్ విధానంలోనే కొనసాగనుంది. కాగిత రహిత విధానం అమలులోకి రావడంతో సమయానికి సేవలు అందడం, పారదర్శకత పెరగడం జరుగుతుందని ఆర్డిఓ ఎన్.వెంకటేష్ తెలిపారు. ప్రస్తుతం ఆదాయం ధ్రువీకరణ పత్రం సేవలను అందుబాటులోకి తీసుకువచ్చారు. దశలవారీగా కులం, నివాసం వంటి ఇతర ధ్రువపత్రాలు సేవలను అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. ములుగు జిల్లాలో ఈ మొబైల్ యాప్ వినియోగం పైన కలెక్టరేట్ కార్యాలయంలో ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ శిక్షణ ఇచ్చారు. మీసేవ ద్వారా అప్లై చేస్తే దరఖాస్తు తొలుత గ్రామ రెవెన్యూపాలనాధికారి(జీపీవో)కి లాగిన్‌లోకి వస్తుంది. ఆయన విచారణ తర్వాత మండల రెవెన్యూఇన్‌స్పెక్టర్(ఎంఆర్ఐ)కి, తదనంతరం ఆర్ఐ నేరుగా డిప్యూటీ



తహసీల్దార్(డీటీ) లాగిన్‌కి చేరవేరుస్తారు. ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు ఉన్నతాధి కారులు జిల్లా, రాష్ట్రస్థాయిలో పర్యవేక్షణ చేస్తుంటారు. ఇప్పటికే చాలా చోట్ల ఆదాయ పత్రాన్ని ఆన్‌లైన్‌లో ధ్రువీకరించే ప్రక్రియ మొదలైందని ములుగు ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, అన్ని మండలాల జిపిఓ లు, మీసేవ జిల్లా మేనేజర్ విజయ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్ల లెక్కలు చెప్పాలంటూ రైతుల ఆగ్రహం

**– వరి ధాన్యం కొనుగోలు కమిషన్ పై వివాదం**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 05, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కమిషన్ డబ్బులపై వివాదం నెలకొంది. ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ గ్రామపంచాయతీలో రైతులు మరియు మహిళా సంఘాల సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. గ్రామంలో గత పదేళ్లుగా వరి ధాన్యం కొనుగోలు సమయంలో రైతుల వరి ధాన్యం అమ్మగా కమిషన్ పేరుతో వచ్చిన డబ్బులపై స్పష్టమైన లెక్కలు చెప్పాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంపై గ్రామపంచాయతీ కార్యాలయంలో సమావేశం నిర్వహించగా, రైతులు మహిళా సంఘాల సీఏలను నిలదీశారు. పదేళ్లుగా రైతుల నుంచి కమిషన్ డబ్బులు ఎంత వచ్చాయి, ఆ డబ్బులు ఎక్కడ వినియోగించారో పూర్తి వివరాలు గ్రామ ప్రజలకు తెలియజేయాలని రైతులు కోరుతున్నారు. లెక్కలు చెప్పకుండా తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపిస్తూ రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే సమయంలో మహిళా సంఘాల సభ్యులు కూడా తమ వాదనను వినిపించడంతో సమావేశం వేడెక్కింది. ఈ వివాదంపై ఉన్నతాధికారులు స్పందించి పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలని, పదేళ్ల లెక్కలను బహిర్గతం చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. గ్రామంలో



కమిషన్ డబ్బుల వ్యవహారం పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. గ్రామంలో రైతులకు సంబంధించిన వడ్ల అమ్మకం ద్వారా వచ్చిన కమిషన్ లెక్కల విషయం తేలడం లేదని ఇట్టి విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని మేడిశెట్టి పద్మ తెలిపారు.

# నిరుపేద వికలాంగుడి ఆవేదన ఉద్యోగం కావాలి, కుటుంబం బ్రతకాలి

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 05, తెలంగాణ పత్రిక

కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్శకుర్తి గ్రామానికి చెందిన వికలాంగుడు ఓదెల నరేష్ కన్నీరు మున్నీరు అయ్యాడు. తనకు ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాడు. 2016 నుండి అనేక రకాల సేవా కార్యక్రమాలు చేసిన నరేష్, ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో తన కుటుంబం రోడ్డు పాలు అయిందని తెలిపాడు. 2015 నుండి ఇప్పటికీ అనేక డిపార్ట్మెంట్లో వందల వేల దరఖాస్తులు ఉన్న తనను ఎవరు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. తెలంగాణ ఉద్యమంలో రాస్తారోకలు, వంట వార్పులు, నిరాహార దీక్షలు, సకల జనులు సమ్మెలు చేసినా గాని, గత ప్రభుత్వం పట్టించుకోలేదని, ఇప్పుడు ఉన్న ప్రభుత్వం తనను పట్టించుకోవాలని కోరుతున్నాడు. డిగ్రీ, ఐటిఐ వరకు చదువుకున్న నరేష్, అనేక రకాల పోటీ పరీక్షలు రాసిన కానీ ఏనాడు విజయం దక్కలేదని కన్నీరు మున్నీరు అయ్యాడు. కలెక్టర్ కార్యాలయంలో, వేములవాడ దేవస్థానంలో, కొండగట్టు దేవస్థానంలో చాలా దరఖాస్తులు ఉన్నాయని, వాటిని ఎప్పుడు కూడా





పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. ఇప్పటికైనా ప్రభుత్వము స్పందించి, అధికారులు స్పందించి తనకు ఏదైనా ఉద్యోగం కలెక్టర్ ఆఫీస్‌లో కానీ, వేములవాడ దేవస్థానంలో కానీ ఉద్యోగ అవకాశం కల్పిస్తే తన కుటుంబం రోడ్డు పాలు కాకుండా ఉంటుందని, లేదంటే తన చావే శరణమని కన్నీరు అయ్యాడు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ఆరోగ్య కార్యక్రమం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 05, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత మాట్లాడ ుతూ, అన్ని వయసుల వారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించేందుకు ప్రణాళిక చేయడం జరిగిందని తెలిపారు. నిర్దేశిత రోజులలో నాలుగు దశలలో నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.

మొదటి దశ (మార్చి 6 – 31)

- గర్భిణీలకు, వృద్ధులకు రక్తహీనత నిర్ధారణ పరీక్షలు
- ఆరోగ్య సేవలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని వైద్యులు, ఆర్బిఎస్కే బృందాలు
- గర్భాశయ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్లపై ఆరోగ్య పరీక్షలు
- హెచ్పీవీ వ్యాక్సిన్ ఇవ్వడం జరుగుతుంది

రెండవ దశ (ఏప్రిల్ 1 – 15)

- 30 ఏళ్ల పైబడిన వారందరికీ మధుమేహము, రక్తపోటు, క్యాన్సర్ సంబంధిత వ్యాధులు
- చెవి ముక్కు గొంతు, నేత్ర వైద్య నిపుణులు, ఇతర వ్యాధుల చికిత్స

మూడవ దశ (ఏప్రిల్ 16 – మే 15)

- సంక్రమణ వ్యాధులైన క్షయ వ్యాధి, ఎయిడ్స్ నిర్ధారణ పరీక్షలు
- వడదెబ్బ నివారణ రక్షణ కొరకు అవగాహన చికిత్స

నాలుగవ దశ (మే 16 – జూన్ 12)

- పట్టణ గ్రామీణ ప్రాంతాలలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆహార భద్రతలపై పౌష్టికాహారము
- చేతులు శుభ్రంగా కడుక్కోవడం అవగాహన మరియు ఆరోగ్య సేవలు అందిస్తామని తెలిపారు.



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డిఎంహెచ్వో






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 05, తెలంగాణ పత్రిక

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (డి ఎం& హెచ్ ఓ) గురువారం సుజాతనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ( పిహెచ్సి) సందర్శించి రాబోయే మిషన్ హెల్త్100 ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహణకు సంబంధించి చేపట్టిన ఏర్పాట్లను విపులంగా పరిశీలించారు. ఈ సందర్భంగా స్పెషలిస్ట్ వైద్యుల కన్సల్టేషన్ గదులు, ప్రయోగశాల సేవలు, ఔషధ పంపిణీ కేంద్రం (ఫార్మసీ), రిజిస్ట్రేషన్ హెల్ప్‌డెస్క్ కౌంటర్లు, రోగుల కోసం వేచిచూసే ప్రదేశాలు, త్రాగునీరు పారిశుద్ధ్య సదుపాయాలు, ఐఈసీ (ఐ ఈ సి) ప్రచార బోర్డులు, దిశా సూచికలు (సింగ్ బోర్డ్స్), బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ విధానం, రోగుల రాకపోకల సమన్వయం వంటి అన్ని అంశాలను సమగ్రంగా సమీక్షించారు. శిబిరానికి హాజరయ్యే లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సక్రమ ప్రణాళికతో ఏర్పాట్లు చేయాలని, స్పెషలిస్ట్ వైద్యులతో సమన్వయం పాటించాలని, అవసరమైన ఔషధాలు ల్యాబ్ పరీక్షలు అందుబాటులో ఉంచాలని, ప్రతి విభాగం సమయపాలనతో పని చేయాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు. అనంతరం నిర్వహించిన ఆశా దినోత్సవ సమావేశంలో డి ఎం& హెచ్ ఓ పాల్గొని ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎం లు మరియు ఇతర సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు. మిషన్ హెల్త్100 కార్యక్రమం ప్రధాన లక్ష్యాలను వివరించి, ముఖ్యంగా స్వయం సహాయక సంఘాల (ఎస్ హెచ్ జి) మహిళలను సమగ్ర ఆరోగ్య ప్రొఫైల్ స్క్రీనింగ్ కు సమీకరించడం అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలని సూచించారు. గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి,గర్భిణీ స్త్రీలు,దీర్ఘకాలిక వ్యాధుల తో బాధపడుతున్న వారు, వృద్ధులు ఇతర అవసరమైన లబ్ధిదారులు శిబిరానికి హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే ప్రతి వైద్య కేంద్రంలో ఫ్యామిలీ ప్లానింగ్ కార్నర్‌ను బలోపేతం చేసి, కుటుంబ నియంత్రణ సేవలను ప్రజలకు అందుబాటులో ఉంచాలని, అన్ని ఆరోగ్య సూచికలను మెరుగుపరచే దిశగా కృషి చేయాలని సూచించారు. ఫీల్డ్ స్థాయి సిబ్బంది సమన్వయంతో పనిచేసి, మిషన్ హెల్త్100 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రోత్సహించారు. ఇక జూలూరుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కూడా డి ఎం& హెచ్ ఓ సందర్శించి రేపు నిర్వహించనున్న మిషన్ హెల్త్100 ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాట్లను సమీక్షించారు. ఈ శిబిరంలో ఆరు విభాగాల నిపుణ వైద్యులు సేవలు అందించనున్నారు: సాధారణ వైద్య నిపుణుడు, కంటి వైద్య నిపుణుడు, ఎముకల వైద్య నిపుణుడు,స్త్రీరోగ నిపుణుడు, శిశు వైద్య నిపుణుడు, దంత వైద్య నిపుణుడు, తమ పరిధిలోని అన్ని గ్రామాలలో మైకింగ్ ప్రకటనలు నిర్వహించి, అవసరమైన లబ్ధిదారులను శిబిరానికి సమీకరించాలని వైద్య అధికారులకు ఆదేశించారు. ముఖ్యంగా వృద్ధులు, గర్భిణీలు, చిన్నపిల్లలు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడు తున్న వారు తప్పనిసరిగా శిబిరానికి హాజరు కావాలని ప్రచారం చేయాలని సూచించారు. మిషన్ హెల్త్ 100 కార్యక్రమం మిగిలిన 99 రోజుల్లో స్వయం సహాయక సంఘాల మహిళల ఆరోగ్య ప్రొఫైల్ స్క్రీనింగ్‌ను వేగవంతం చేసి, జిల్లా వ్యాప్తంగా సమగ్ర ఆరోగ్య సేవలను ప్రజలకు చేరవేయడం లక్ష్యంగా పని చేయాలని స్పష్టం చేశారు. అదేవిధంగా పాల్వంచ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ కార్యాలయం నందు సంత్ సేవాలాల్ జయంతిని పురస్కరించుకొని భోగ్ బండారు కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించిన బంజారా ఉద్యోగ సిబ్బంది హాజరు అవ్వడం జరిగినది .

## రాజుపేటలో బోరు మోటర్ పంప్ సెట్ ప్రారంభం



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 5

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం రాజుపేట గ్రామంలో మంచినీటి సమస్య తీర్చేందుకు ఎంపీటీసీ నిధులతో సింగిల్ ఫేజు బోరు మోటర్ పంప్ సెట్ ను గురువారం రోజున రాజుపేట గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ లతో కలిసి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు ప్రారంభించారు, ఈ సందర్భంగా పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ గ్రామంలోని నీటి ఎద్దడిని తాగునీటి సమస్యను తీర్చాలని సింగల్ ఫేస్ పంప్ సెట్ ను మంజూరు చేయాలని రాజుపేట గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు ఎంపీటీసీ నిధులతో ఈ బోరు మోటర్ పంప్ సెట్ ను మంజూరు చేయడం జరిగిందని పర్శ హన్మాండ్లు తెలిపారు, తాగునీటి సమస్య తీర్చేందుకు మంజూరు చేసి ప్రారంభించిన పర్శ స్నేహలత హన్మాండ్లు కు మహిళలు ధన్యవాదాలు తెలిపారు,ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంకతి శిరీష నరేష్ ఉపసర్పంచ్ బండి రాజశేఖర్ ఏఎంసీ డైరెక్టర్ అల్లే రాజం వార్డు సభ్యులు దిడ్డి నవీన్, అల్లే సత్యం, ముడికే సురేష్ కాంగ్రెస్ నాయకులు దిద్ది నవీన్,అల్లే రాజయ్య, రాజు ,ముడికే బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మార్చి 5

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం జిల్లాలోని 37 పరీక్షా కేంద్రాలలో గణితశాస్త్రం పేపర్–IB, జూలజీ పేపర్–I హిస్టరీ పేపర్–I సిద్ధాంత పరీక్షలు ఎటువంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా సాఫీగా నిర్వహించబడ్డాయని తెలిపారు .జిల్లాలో మొత్తం 8,640 మంది విద్యార్థులకు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా, అందులో 8,219 మంది విద్యార్థులు హాజరయ్యారని, 421 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. పరీక్షల సమయంలో ఎటువంటి మాల్ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని చెప్పారు. పరీక్షల నిర్వహణకు అన్ని కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లు పూర్తిగా చేపట్టినట్లు తెలిపారు. తదుపరి రోజు నిర్వహించే పరీక్షల కోసం కూడా అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉన్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వెంకటేశ్వర్లు తెలిపారు.

## ఈ నెల 7వ తేదీన న్యాయ నిర్మాణ్ భవన్ కు శంకుస్థాపన

**– అతిథులుగా హైకోర్టు న్యాయమూర్తులు**




సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 05, తెలంగాణ పత్రిక

జిల్లా కేంద్రంలో నూతన న్యాయస్థాన భవన సముదాయానికి శ్రీకారం జరగనుంది. పెరిగిన జనాభా అవసరాలకు అనుగుణంగా రూపు దిద్దుకోనున్న న్యాయస్థాన భవనానికి ఈ నెల 7 వ తేదీ శని వారం ఉదయం 10 గం.లకు శంకుస్థాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్టు జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి నీరజ వెల్లడించారు.రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్, హైకోర్టు న్యాయమూర్తి కం జిల్లా కోర్టు పరిపాలన న్యాయమూర్తి జస్టిస్ ఎన్ తుకారాం జి ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారు. వీరితోపాటు జస్టిస్ పి శ్యామ్ కోసి, జస్టిస్ కె లక్ష్మణ్, జస్టిస్ విజయ సేన్ రెడ్డి, జస్టిస్ వేణుగోపాల్, జస్టిస్ పుల్లా కార్తీక్, జస్టిస్ జె శ్రీనివాస్ రావు, జస్టిస్ నందికొండ నర్సింగరావు తదితరులు హాజరవుతున్నట్లు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు జూపల్లి శ్రీనివాసరావు పేర్కొన్నారు. జిల్లాలో అధికార అనధికార ప్రముఖులు న్యాయవాదులు న్యాయస్థానం ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## రైతుల క్షేమమే నా ధ్యేయం.. మండల వ్యవసాయ అధికారి సలావుద్దీన్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 5



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావు పేట మండల వ్యవసాయ అధికారి ఎండి సలావుద్దీన్ గురువారం రోజున పంట పొలాలను పరీక్షించారు వరి అగ్గి తెగులుకు సంబంధించి యూరియా వాడే పద్ధతి గురించి రైతులకు వివరించి చెబుతున్నారని మండల వ్యవసాయ అధికారి సలావుద్దీన్ అనునిత్యం రైతులకు అందుబాటులో ఉంటు రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న సలావుద్దీన్ పై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు

తెలంగాణ పత్రిక
GENERAL NEWS

## తాటి బెల్లం చాయి నాచురల్ జ్యూస్ సెంటర్ ఘన ప్రారంభంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్.



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)05/03/26

జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణంలోని చిన్న తాండ్రపాడు చౌరస్తాలో గల జయరాజు ఆధ్వర్యంలో ప్రారంభమైన "తాటి బెల్లం కాఫీ & జ్యూస్ లవర్స్" షాపు ప్రారంభోత్సవ కార్యక్రమానికి గౌరవ మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ ముఖ్య అతిథిగా హాజరై షాపును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి దిశగా చిన్న చిన్న వ్యాపారాలు ప్రారంభించి ఆర్థికంగా స్థిరపడాలని మంచి స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.. అలాగే ఈ వ్యాపారాన్ని ప్రారంభించిన జయరాజుకు అభినందనలు తెలియజేసి విజయవంతంగా కొనసాగాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, విద్యార్థి విభాగం నాయకులు, సోషల్ మీడియా ప్రతినిధులు మరియు పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## పీఎం - సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన సద్వినియోగం చేసుకోవాలి

- కలెక్టర్ గరిమ అగ్రవాల్

-ఐడీఓసీలో పీఎం - సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన ప్రచార రథం ప్రారంభం







సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 05, తెలంగాణ పత్రిక

పీఎం - సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. పీఎం - సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన ప్రచార రథాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల పాటు టీ ఎస్ రెడ్ కో (తెలంగాణ స్టేట్ రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్)ఆధ్వర్యంలో ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. కార్యక్రమ లో భాగంగా పీఎం - సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం ద్వారా ప్రతీ విద్యుత్ వినియోగ దారుడు తమ ఇళ్ల రూఫ్ టాప్ పై సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకొని విద్యుత్ బిల్లులు తగ్గించుకోవాలని, కర్బన ఉద్గారాలు జీరో స్థాయికి తేవాలని పిలుపు నిచ్చారు. జిల్లాలోని అన్ని మండలాలు, సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల పరిధిలో అవగాహన కల్పించాలని సూచించారు. మూడు కిలోవాట్ల సోలార్ పలకలు ఏర్పాటు చేసుకొంటే కేంద్ర ప్రభుత్వం రూ.78 వేలు సబ్సిడీ అందిస్తుందని, దాంతో పాటు ప్రతీ నెలా రూ.2 వేల విద్యుత్ బిల్లు అదా చేయవచ్చని తెలిపారు. పెట్టుబడి ఆరు సంవత్సరాల్లో తిరిగి వస్తుందని అన్నారు. సోలార్ విద్యుత్ పర్యావరణ హితమని తెలిపారు. మిగులు విద్యుత్ ను గ్రిడ్ కు ఇస్తూ అదనపు ఆదాయాన్ని కూడా పొందవచ్చని సూచించారు. ఈ పథకాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.కార్యక్రమంలో సెస్ ఎండీ బిక్షపతి, డీఈ అంజయ్య, డీఓ మునీందర్ రెడ్డి, ఏడీఓ లక్ష్మీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ అంకిత్ సుడిగాలి పర్యటన





- ప్రభుత్వ సంస్థల్లో ఆకస్మిక తనిఖీలు.
- విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట.
- నాణ్యమైన భోజనం అందించడం అందరి బాధ్యత
- విధి నిర్వహణలో నిర్లక్ష్యం సహించము : జిల్లా కలెక్టర్ అంకిత్.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మార్చి 5

జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం మణుగూరు మండలంలో సుడిగాలి పర్యటన నిర్వహించి పలు ప్రభుత్వ సంస్థల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలలో భాగంగా మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆశ్రమ గిరిజన ఉన్నత పాఠశాల, గుండు సింగారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం, ప్రభుత్వ గిరిజన మోడల్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి అక్కడి పరిస్థితులను సమగ్రంగా పరిశీలించారు.మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్ ఆసుపత్రిలోని వార్డులు, ఔషధ నిల్వ గది, మందుల సరఫరా విధానం, ఔట్‌పేషంట్ విభాగం, సిబ్బంది హాజరు వివరాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగుల పట్ల సేవాభావంతో వైద్య సేవలు అందించాలని సూచించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆసుపత్రిలో 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రి ఆవరణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ మణుగూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆశ్రమ గిరిజన ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్, కిచెన్ షెడ్, స్టోర్ రూమ్‌లను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాలు, బోధన విధానం గురించి తెలుసుకున్నారు. కిచెన్ షెడ్‌లో ఆహార తయారీ విధానాన్ని పరిశీలించి మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అనే విషయాన్ని ఆరా తీశారు. స్టోర్ రూమ్‌లో నిల్వ ఉంచిన బియ్యం, పప్పులు మరియు ఇతర ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్ వారు పరీక్షలకు ఎలా సిద్ధమవుతున్నారో అడిగి తెలుసుకున్నారు. గత సంవత్సరం ఫలితాల వివరాలు తెలుసుకొని ఈ ఏడాది 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా విద్యార్థులు కృషి చేయాలని సూచించారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో నాణ్యతతో పాటు పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని, వారికి నాణ్యమైన ఆహారం అందించడం మన అందరి బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థులకు అందించే ఆహారం విషయంలో ఎటువంటి లోటుపాట్లు తలెత్తినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గిరి యూనిట్ ద్వారా సరఫరా అవుతున్న చిక్కీలను స్వయంగా రుచి చూసి వాటి నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే విద్యార్థులకు సిద్ధం చేసిన మధ్యాహ్న భోజనాన్ని కూడా రుచి చూసి ఆహార నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఆశ్రమ గిరిజన ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్న ప్రాథమిక పాఠశాలను కూడా కలెక్టర్ తనిఖీ చేశారు. అక్కడి తరగతి గదులు, విద్యార్థుల హాజరు, బోధన విధానం మరియు అందిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. చిన్నారులతో మాట్లాడి వారికి పాఠాలు ఎలా బోధిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ప్రాథమిక స్థాయి నుంచే మంచి విద్య అందేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. గుండు సింగారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం ప్రభుత్వ గిరిజన మోడల్ ప్రాథమిక పాఠశాలను కూడా కలెక్టర్ పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు అందిస్తున్న సౌకర్యాలు, పోషకాహారం పంపిణీ విధానం, పిల్లల హాజరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలోని వంటగది, స్టోర్ రూమ్, త్రాగునీటి సదుపాయం, పరిశుభ్రత పరిస్థితులను సమగ్రంగా పరిశీలించారు. స్టోర్ రూమ్‌లో నిల్వ ఉంచిన బియ్యం, పప్పులు, గుడ్లు మరియు ఇతర ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేసి గుడ్ల పరిమాణాన్ని పరిశీలించారు. పిల్లలకు అందించే పోషకాహారం మెనూ ప్రకారం సమయానికి అందుతున్నదా అనే విషయాన్ని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అలాగే కేంద్రంలో చిన్నారులకు అందిస్తున్న ప్రీ-స్కూల్ విద్యా కార్యక్రమాలు, ఆటపాటల ద్వారా బోధన విధానాన్ని కూడా పరిశీలించారు. పిల్లలకు పోషకాహారం నాణ్యంగా, పరిశుభ్రంగా అందేలా, కేంద్రం పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లేనినా, ప్రధానోపాధ్యాయురాలు మహాలక్ష్మి, వైద్యులు, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, ఉపాధ్యాయులు విద్యార్థులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య నిర్వహణ ప్రతి ఒక్కరికి బాధ్యత





- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 05,(తెలంగాణ పత్రిక)

పారిశుధ్య నిర్వహణ ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని, భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నస్పూర్ ప్రాంతంలో గల 32వ డివిజన్ లో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్, మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య లతో కలిసి మంచిర్యాల శుభ్రత - ప్రతి ఒక్కరి ఆరోగ్య భద్రత కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ పారిశుధ్యం ప్రతి ఒక్కరి బాధ్యత అని, పరిశుభ్రత పాటించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం కొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి నిధులు మంజూరు చేయడం జరిగిందని, వచ్చే 99 రోజులలో కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేసే విధంగా కార్యచరణ రూపొందించడం జరిగిందన్నారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీ లలో మాత్రమే కాకుండా అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో పారిశుద్ధ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, పారిశుధ్యం మాత్రమే కాకుండా ఆయా కార్యాలయాల లో పెండింగ్‌లో ఉన్న జనన, మరణ, భవన నిర్మాణ, ఇతర ధ్రువపత్రాలకు సంబంధించి ఫైళ్ళ క్లియరెన్స్ కొరకు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అధికారులు, సిబ్బంది ప్రజాప్రతినిధులను, ప్రజలను భాగస్వామ్యం చేసుకుంటూ పనులను పూర్తి చేయాలని అన్నారు. పారిశుధ్య సిబ్బంది ప్రతిరోజూ ప్రతి ఇంటింటి నుండి తడి, పొడి చెత్తను వేరువేరుగా సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలని, ఉపయోగకరమైన చెత్తను వేరు చేసి సెగ్రిగేషన్ షెడ్ కు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. గృహాలు, పరిశ్రమలు, మార్కెట్ ప్రాంతాలలో చెత్తను రోడ్డుపై, మురుగు కాలువలలో వేసినట్లయితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని, రోడ్లు, మురుగు కాలువలు శుభ్రం చేయడం, వీధి దీపాల మరమ్మత్తులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు స్వచ్ఛందంగా శుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నట్లయితే కార్యక్రమం విజయవంతం అవుతుందని, ఆ దిశగా అధికారులు చర్యలు తీసు కోవాలని తెలిపారు. జిల్లాలో శుభ్రత కార్యక్రమాన్ని విజయవంతం చేసి అందరికీ ఆదర్శంగా నిలవాలని తెలిపారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మాట్లాడుతూ శుభ్రత కార్యక్రమంలో భాగంగా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్ లలో ప్రత్యేక డ్రైవ్ చేపట్టడం జరుగుతుందని, మున్సిపల్, విద్యుత్, త్రాగునీరు సంబంధిత శాఖల సమన్వయంతో చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ముందు రోజు డివిజన్లో పర్యటించి నెలకొన్న సమస్యలను గుర్తించి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మంచిర్యాల పట్టణంలోని ఫంక్షన్ హాల్‌లు, హాస్పిటల్‌లు, వ్యాపార సముదాయా లు, మద్యం దుకాణాల నిర్వాహకులు శుభ్రత విషయంలో నిబంధనలు పాటించాలని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

## తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారి లడ్డు ప్రసాదాన్ని ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డికి అందజేసిన

- మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం

నర్సంపేట మార్చి 5 తెలంగాణ పత్రిక



నర్సంపేట పట్టణంలో క్యాంపు కార్యాలయం నందు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి. తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడు ఉండాలని దొంతి మాధవరెడ్డి కి రాబోయే రోజుల్లో మంత్రి పదవి లభించాలని..ప్రజలకు మరింత సేవ చేసే గొప్ప అవకాశం దక్కాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ శ్రీవారి ప్రసిద్ధ లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. అదేవిధంగా నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ నీ వారి కార్యాలయం నందు మర్యాద పూర్వకంగా కలిసి శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని అందచేశారు.

# మిషన్ హెల్త్ 100 శిబిరాల పై డీఎంహెచ్ఓ సుదీర్ఘ సమీక్ష

- సుజాతనగర్, జూలూరుపాడు పీహెచ్‌సీల్లో ఏర్పాట్ల పరిశీలన
- స్వయం సహాయక సంఘాల మహిళల ఆరోగ్య స్క్రీనింగ్‌కు ప్రాధాన్యం


కొత్తగూడెం ఆర్ సి మార్చ్ 05 తెలంగాణ పత్రిక



జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి (డీఎంహెచ్ఓ) ఈరోజు సుజాతనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రాబోయే మిషన్ హెల్త్100 ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లను విపులంగా పరిశీలించారు. ఈ సందర్భంగా నిపుణ వైద్యుల కన్సల్టేషన్ గదులు, ప్రయోగశాల సేవలు, ఔషధ పంపిణీ కేంద్రం, రిజిస్ట్రేషన్ మరియు సహాయ కేంద్రం కౌంటర్లు, రోగుల కోసం వేచిచూసే ప్రదేశాలు, త్రాగునీరు మరియు పారిశుద్ధ్య సదుపాయాలు, ప్రచార బోర్డులు, దిశా సూచికలు, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ విధానం, రోగుల రాకపోకల సమన్వయం వంటి అన్ని అంశాలను సమగ్రంగా సమీక్షించారు. శిబిరానికి హాజరయ్యే లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సక్రమ ప్రణాళికతో ఏర్పాట్లు చేయాలని, నిపుణ వైద్యులతో సమన్వయం పాటించాలని, అవసరమైన ఔషధాలు మరియు ప్రయోగశాల పరీక్షలు అందుబాటులో ఉంచాలని, ప్రతి విభాగం సమయపాలనతో పని చేయాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు. అనంతరం నిర్వహించిన ఆశా దినోత్సవ సమావేశంలో డీఎంహెచ్ఓ పాల్గొని ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు మరియు ఇతర సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు. మిషన్ హెల్త్100 కార్యక్రమం ప్రధాన లక్ష్యాలను వివరించి, ముఖ్యంగా స్వయం సహాయక సంఘాల మహిళలను సమగ్ర ఆరోగ్య ప్రొఫైల్ స్క్రీనింగ్‌కు సమీకరించడం అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలని సూచించారు. గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, గర్భిణీలు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు, వృద్ధులు మరియు ఇతర అవసరమైన లబ్ధిదారులు శిబిరానికి హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి వైద్య కేంద్రంలో కుటుంబ నియంత్రణ సేవలను బలోపేతం చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని, అన్ని ఆరోగ్య సూచికలను మెరుగుపరచే దిశగా కృషి చేయాలని సూచించారు. ఫీల్డ్ స్థాయి సిబ్బంది సమన్వయంతో పనిచేసి మిషన్ హెల్త్ 100 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రోత్సహించారు. ఇక జూలూరుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కూడా డీఎంహెచ్ఓ సందర్శించి రేపు నిర్వహించనున్న మిషన్ హెల్త్100 ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాట్లను సమీక్షించారు. ఈ శిబిరంలో సాధారణ వైద్య నిపుణుడు, కంటి వైద్య నిపుణుడు, ఎముకల వైద్య నిపుణుడు, స్త్రీరోగ నిపుణుడు, శిశు వైద్య నిపుణుడు, దంత వైద్య నిపుణుడు సేవలు అందించనున్నారు. తమ పరిధిలోని గ్రామాలలో మైకింగ్ ప్రకటనలు నిర్వహించి అవసరమైన లబ్ధిదారులను శిబిరానికి సమీకరించాలని వైద్య అధికారులకు ఆదేశించారు. ముఖ్యంగా వృద్ధులు, గర్భిణీలు, చిన్నపిల్లలు మరియు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు తప్పనిసరిగా హాజరుకావాలని ప్రచారం చేయాలని సూచించారు. మిగిలిన 99 రోజుల్లో స్వయం సహాయక సంఘాల మహిళల ఆరోగ్య ప్రొఫైల్ స్క్రీనింగ్‌ను వేగవంతం చేసి జిల్లా వ్యాప్తంగా సమగ్ర ఆరోగ్య సేవలను ప్రజలకు చేరవేయడం లక్ష్యంగా పని చేయాలని స్పష్టం చేశారు. అదేవిధంగా పాల్వంచ డిప్యూటీ జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారుల కార్యాలయంలో సంత్ సేవాలాల్ జయంతిని పురస్కరించుకొని భోగ్ బండారు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య మరియు ఆరోగ్య శాఖకు చెందిన బంజారా ఉద్యోగులు పాల్గొన్నారు.

# తక్కువ భయం ఎక్కువ ఏకాగ్రత మెరుగైన ఫలితాలు





- విద్యార్థులకు ప్రేరణనిచ్చిన ఐజ మున్సిపల్ చైర్మన్ సీఎం, సురేష్.....

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)05/03/26

ఐజ పట్టణంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాయ్స్ హై స్కూల్)లో తక్కువ భయం ఎక్కువ ఏకాగ్రత మెరుగైన ఫలితాలు" అనే అంశంపై విద్యార్థులకు ప్రేరణాత్మక కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. గౌరవ ప్రధానోపాధ్యాయులు రాములు మరియు ఎంఈఓ వారి ఆహ్వానం మేరకు ఐజ మున్సిపాలిటీ గౌరవ చైర్మన్ శ్రీ సీఎం సురేష్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమం ప్రారంభంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు పాఠశాల నిర్వహణ బృందం కలిసి గౌరవ మున్సిపల్ చైర్మన్ శ్రీ సీఎం సురేష్ గారిని శాలువా కప్పి ఘనంగా సన్మానించి తమ కృతజ్ఞతలను తెలియజేశారు. తమ పాఠశాలలో చదివిన ఒక విద్యార్థి ఈరోజు ఐజ పట్టణానికి ప్రథమ పౌరుడిగా ఎదగడం తమకు ఎంతో గర్వకారణమని వారు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం సురేష్ మాట్లాడుతూ, తాను ఇదే బాయ్స్ హై స్కూల్‌లో ఒక సాధారణ విద్యార్థిగా చదివానని, అదే పాఠశాలకు ఈరోజు ముఖ్య అతిథిగా రావడం తనకు ఎంతో గర్వంగా ఉందని, ఇది తన జన్మ సుకృతమని పేర్కొన్నారు. తన విద్యాభ్యాస కాలంలో తనకు మార్గనిర్దేశం చేసిన గురువులను స్మరించుకుంటూ వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం, పాఠశాలలో చదువులో మరియు ఇతర రంగాల్లో ప్రతిభ కనబరిచిన కొంతమంది విద్యార్థులను మున్సిపల్ చైర్మన్ శ్రీ సీఎం సురేష్ గారి చేతుల మీదుగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను అభినందిస్తూ, ప్రతి విద్యార్థి కూడా కష్టపడి చదివి ఉన్నత స్థానాలను చేరాలని ప్రోత్సహించారు. విద్యార్థులకు మార్గనిర్దేశం చేస్తూ ఆయన మాట్లాడుతూ, పరీక్షల సమయంలో భయం లేకుండా ఒక మంచి ప్రణాళికతో చదివితే తప్పకుండా మంచి ఫలితాలు సాధించగలమని తెలిపారు. ముఖ్యంగా పేద మరియు మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు విద్యే జీవితాన్ని మార్చే గొప్ప అవకాశమని చెప్పారు. ప్రస్తుతం చదువుతున్న పదవ తరగతి విద్యార్థులు భవిష్యత్తులో ఐఏఎస్, ఐపీఎస్, ఆర్డీవో, పోలీస్ అధికారులు వంటి ఉన్నత పదవులను సాధించాలని ఆకాంక్షించారు. అలాగే సమాజానికి సేవ చేసే గొప్ప వ్యాపారవేత్తలుగా, నాయకులుగా ఎదగాలని సూచించారు. కార్యక్రమం చివరలో మాట్లాడుతూ, తన పూర్వ పాఠశాలకు రావడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని తెలిపారు. పాఠశాల అభివృద్ధికి అవసరమైన సహాయం ప్రభుత్వ స్థాయిలో గానీ, వ్యక్తిగతంగా గానీ పూర్తిస్థాయిలో అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోటివేషనల్ స్పీకర్ శ్రీనివాస్ అడిగా గారు కూడా పాల్గొని విద్యార్థులకు ప్రేరణాత్మక ప్రసంగం చేశారు. అలాగే జెడ్పిహెచ్ఎస్ బాయ్స్ మరియు జెడ్పిహెచ్ఎస్ గర్ల్స్ హైస్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సంపూర్ణత అభియాన్‌లో నిర్దేశించిన లక్ష్యాలను 100 శాతం పూర్తి చేయాలి

- సంబంధిత శాఖల అధికారులు బాధ్యతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు.

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)05/03/26



గురువారం గట్టు మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల విద్యాలయం సమావేశ మందిరంలో సంపూర్ణత అభియాన్ కార్యక్రమం పై జిల్లా మరియు మండల స్థాయి అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంపూర్ణత అభియాన్ 2.0 కార్యక్రమం జనవరి 28న ప్రారంభమై ఏప్రిల్ 14 వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్దేశించిన అన్ని అంశాల్లో ఏప్రిల్ 14లోపు లక్ష్యాలను 100 శాతం సాధించేలా సంబంధిత శాఖల అధికారులు సమర్థవంతంగా పని చేయాలని ఆదేశించారు. పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో అవసరమైన టాయిలెట్ల నిర్మాణాన్ని వేగవంతం చేసి పది రోజుల్లో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. అలాగే మండలంలో పశువులకు 100 శాతం ఎఫ్ఎమ్‌డీ టీకాలు వేయాలని పశుసంవర్ధక శాఖ అధికారులకు సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో సప్లిమెంటరీ పోషకాహార పంపిణీ కూడా శాతం వందకు చేరేలా చర్యలు తీసుకోవాలని, ఇందుకు అంగన్వాడీ సిబ్బంది మరియు పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లా స్థాయి అధికారులు కూడా తరచూ ఫీల్డ్ సందర్శనలు చేసి అమలు పురోగతిని పరిశీలించాలని అన్నారు. ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్ విజయవంతం కావడానికి మండలంలోని ప్రతి శాఖ అధికారి సమన్వయంతో పనిచేయాలన్నారు. అంతకు ముందు పీపీటీ ద్వారా నీతి ఆయోగ్ కోఆర్డినేటర్ గట్టు ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్ అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ఈ సమావేశంలో నీతి అయోగ్ అధికారి యోగేంద్ర చతుర్వేది, డీడబ్ల్యుఓ సునంద, గట్టు మండల తహసిల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీవో చెన్నయ్య, ఎంఈఓ వెంకటేశ్వర్లు, పశు సంవర్ధక శాఖ అధికారి శివనంద, నీతి అయోగ్ కో-ఆర్డినేటర్ అఫ్జల్ ,వివిధ శాఖల మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

పరకాల గీసుకొండ మార్చి 5 తెలంగాణ పత్రిక



గీసుకొండ మండలకేంద్రంలో దురదృష్టవశాత్తు మంగళవారం రోజు అనారోగ్యంతో మరణించిన డౌడు అంకిత అనే నర్సింగ్ విద్యార్థిని కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి మన గీసుకొండ శ్రీమంతుడు శ్రీ పెగళ్లపాటి లక్ష్మీనారాయణ మానవత్వంతో స్పందించి పంపిన రూ5000/-ల ఆర్థిక సహాయాన్ని గీసుకొండ సోషల్ సర్వీస్ టీం ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గీసుకొండ గ్రామ మాజీ సర్పంచ్ దౌడు బాబు , సోషల్ సర్వీస్ టీం ప్రతినిధులు కర్ణకంటి రాంమూర్తి , ముల్క సత్యనారాయణ , పసుల సంపత్ స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

## పండగ వాతావరణంలో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల నిర్వహణ.

- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ఏటూరునాగారం, మార్చి 05 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాలను ములుగు జిల్లాలో ప్రతి ఒక్కరిని భాగస్వాములను చేస్తూ, పండగ వాతావరణం లో నిర్వహించాలని గురువారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' అనే ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టడానికి శ్రీకారం చుట్టిందని, దీనిలో భాగంగా అన్నిశాఖల అధికారులు శ్రద్ధ తో సమన్వయం తో పని చేయాలని అన్నారు. జిల్లా ఉన్నత స్థాయి అధికారులకు కీలక సూచనలను చేయడం జరిగిందని తెలిపారు. దీనిలో భాగంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో క్లీన్‌లినెస్ మెయింటైన్ చేయడం, అన్ని ఫైల్స్ ని ఈ-ఆఫీస్ కి తీసుకురావడం, అన్ని గ్రామాలలో క్లీన్‌లినెస్ డ్రైవ్ చేపట్టడం జరుగుతుందని, వారం రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ పథకాల పై, ప్రజా ఆరోగ్యం పై అవగాహన కల్పిస్తామని, ప్రజల ఆరోగ్య దృష్ట్యా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్య నిపుణుల ద్వారా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఆరోగ్య పరీక్షలు చేపడతామని ఈ వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శుక్రవారం మహబూబాబాద్ కలెక్టరేట్ లో ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఉమ్మడి వరంగల్ జిల్లా అధికారులకు సమావేశం నిర్వహించి దిశ నిర్దేశం చేయనున్నారని అధికారులు హాజరు కావాలని సూచించారు.

## ఓటింగ్ యంత్రాల గోదామును సందర్శించిన జిల్లా కలెక్టర్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 05,(తెలంగాణ పత్రిక)

మంచిర్యాల జిల్లా నస్పూర్ మండలం తీగల్ పహాడ్ పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల భవన నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం నస్పూర్ మండల కేంద్రంలో గల ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదామును జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రావు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాసరావు దేశ్ పాండే, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి త్రైమాసిక పరిశీలనలో భాగంగా సందర్శించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## ఉపాధి హామీ కూలీలకు ఫాస్ట్ ఫుడ్ తయారీ శిక్షణ




ఇల్లంతకుంట, మార్చి 5 తెలంగాణ పత్రిక

ఉపాధి హామీ పథకం క్రింద నిర్వహిస్తున్న ఉన్నతి శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఇల్లంతకుంట మండల పరిషత్ కార్యాలయంలో ఎస్‌బీఐఆర్‌సెటి ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలకు ఫాస్ట్ ఫుడ్ తయారీపై నైపుణ్య శిక్షణ కార్యక్రమం గురువారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఎంపీడీఓ శశికల మాట్లాడుతూ కూలీలు శిక్షణను సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాలని సూచించారు.కార్యక్రమంలో డీఆర్‌డీఏ సహాయ ప్రాజెక్టు అధికారి నర్సింహులు, ఐకేపీ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ప్రవీణ్, ఏపీవో చంద్రయ్య, ఉపాధి హామీ సిబ్బంది, మండల ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

## కీర్తిశేషులు సాయి కుమార్ విగ్రహాన్ని ఆవిష్కరించిన నియోజకవర్గం యూత్ కన్వీనర్ సానబోయిన రాజ్ కుమార్



నర్సంపేట మార్చి 5 తెలంగాణ పత్రిక

బిఆర్ ఎస్ పార్టీ సైనికుడు, కేశవపూర్ గ్రామ పార్టీ అధ్యక్షులు గా పని చేసిన బొంతల సాయి కుమార్ ప్రథమ వర్ధంతి సందర్భంగా దుగ్గొండి మండలం కేశవపూర్ గ్రామంలో సాయి విగ్రహాన్ని ఆవిష్కరించి పూల వేసి నివాళులు అర్పించిన శానబోయిన రాజ్ కుమార్ మిత్ర బృందం.. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
GENERAL NEWS

# విద్యార్థులకు సంగీతంలో ప్రత్యేక శిక్షణ

- ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య




వెల్దుర్తిమండల ప్రతినిధి, మార్చ్ 05 (తెలంగాణ పత్రిక):

మెదక్ జిల్లా వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గురువారం సంగీత శిక్షణ కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు సాంబయ్య ప్రారంభించారు. పీఎం శ్రీ పాఠశాలలో విద్యార్థులకు సంగీత వాయిద్యాలైన తబల, డోలక్, హార్మోనియం, వయోలిన్, సంగీతంలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రోజువారి శిక్షణ కార్యక్రమాన్ని కొనసాగిస్తామన్నారు సంగీత విద్వాంసుడు నవీందర్ ఆధ్వర్యంలో ఈ శిక్షణ తరగతులు జరుగుతాయని ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సంగీత శిక్షణ చేయడం వల్ల మనసు ప్రశాంతంగా ఉంటుందని, సంగీత వాయిద్యాలు వాయించడం వలన, మనసు, శరీరం మధ్య సమన్వయం ఏర్పడి ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సాంబయ్య, ఉపాధ్యాయులు జయసుధ, చార్లీస్, శ్రీనివాస్, ఖదీర్, పద్మజ, సునీత, రాము, వెంకట్ రెడ్డి, నవనీత, వాణిశ్రీ, రేణుక తదితరులు ఉన్నారు.

# ఘనంగా ఎంచగూడెంలో కొమ్మాలమ్మ జాతర

- వనం నుండి తెస్తున్న భక్తులు
- కొమ్మాలమ్మ జాతర - ప్రకృతి శాస్త్రవేత్తైన ఆదివాసీల ఆరాధ్య దైవం



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- మార్చి 05. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):

మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల కేంద్రం పరిధిలోని ఎంచగూడ గ్రామంలో, ఘనంగా వాసం వారి ఇలవేల్పు అయిన కొమ్మాలమ్మ జాతర నిర్వహిస్తున్నారు. ప్రకృతితో ఆదివాసీల అనుబంధాన్ని చాటుతోంది. 11వ శతాబ్దం నుండి చరిత్ర ఉన్న ఈ దేవత, కేవలం భక్తిశ్రద్ధలతోనే కాదు, ఒక ప్రకృతి శాస్త్రవేత్తగా కూడా ఆరాధించబడుతోంది. సంతానం లేని వారికి సంతాన పాపిరస్తులు కలిగించి, కోర్కెలు తీర్చే తల్లిగా కొలువైంది. రాబోయే ఏడాది వర్షాలు ఎలా ఉంటాయో తల్లి ముందే హెచ్చరిస్తుందని నమ్మకం. తల్లి గద్దె పై ఉన్న కత్తి వెండి కంకణాలు కదిలి, గలగలమంటూ శబ్దం చేస్తే ఆ ఏడాది సమృద్ధిగా వర్షాలు కురుస్తాయని, కంకణాలు బిగుసుకుపోయి నిశ్శబ్దంగా ఉంటే వర్షాలు తక్కువగా కురుస్తాయని భావిస్తారు. కొమ్మాలమ్మ కేవలం దేవత మాత్రమే కాదు, ఆదివాసీల పాలిట ప్రకృతి శాస్త్రవేత్త. ఈ నమ్మకం వారి సంస్కృతిలో ఒక భాగం. తల్లిని నమ్ముకుంటే కోర్కెలు తీరుతాయని భక్తుల నమ్మకం. అందుకే ఈ జాతరకు వేలాదిమంది భక్తులు తరలివస్తారు.“

# స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్న ఆర్డీఓ సుమ మన్నెం ప్రభాకర్



పరకాల గీసుకొండ మార్చి 5 తెలంగాణ పత్రిక

వరంగల్ జిల్లా గీసుకొండ మండలం కొమ్మాల శివారు ప్రాంతాల్లో గుట్టపై స్వయంభుగా వెలిచిన ప్రసిద్ధిగాంచిన శ్రీ కొమ్మల లక్ష్మి నరసింహ స్వామీ బ్రహ్మోత్సవాలు సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ముక్కులు చెల్లించుకున్న ఆర్డిఓ సుమ ఆర్ డి ఓ ప్రభాకర్ గీసుకొండ తాసిల్దార్ రియాజుద్దీన్ , ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ విరాటి రవీందర్ రెడ్డి, అర్చకులు రామాచార్యులు, శ్రీనివాస్ లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభను కనబర్చాలి





- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)05/03/26

జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను గురువారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి వారికి ప్రోత్సాహం అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ, వారి జీవిత లక్ష్యాలు ఏమిటి, భవిష్యత్తులో ఏమి కావాలనుకుంటున్నారు అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఐఏఎస్, ఐపీఎస్, డాక్టర్, టీచర్, ఆర్టిస్ట్ వంటి తమ కలలను కలెక్టర్‌తో పంచుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. పదవ తరగతి విద్యార్థుల భవిష్యత్తుకు పునాది లాంటిదని తెలిపారు. ప్రతి ఒక్కరూ శ్రద్ధగా చదివి పరీక్షలల్లో మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ముఖ్యంగా 570కి పైగా మార్కులు సాధించే లక్ష్యంతో సిద్ధం కావాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పదవ తరగతిలో వంద శాతం ఫలితాలు వచ్చేలా కృషి చేయాలన్నారు. ఎండలు పెరుగుతున్నందున ఆరోగ్యం పై శ్రద్ధ అవసరమని, తగినంత నీరు తాగుతూ పౌష్టికాహారం తీసుకోవాలని తెలిపారు. పరీక్షలకు వెళ్లే ముందు తప్పకుండా అల్పాహారం చేయాలని సూచించారు. రాబోయే పది రోజులు చాలా ముఖ్యమైనవని, ఈ సమయంలో చదువుతో పాటు ఆరోగ్యం పై దృష్టి పెట్టాలన్నారు. అనంతరం పాఠశాల డైనింగ్ హాల్‌ను పరిశీలించి భోజనానికి ఉపయోగించే పదార్థాలను తనిఖీ చేశారు. విద్యార్థులకు పరిశుభ్రంగా, నాణ్యమైన ఆహారం అందించాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా కూరగాయలు తాజాగా ఉండేలా చూసుకోవాలన్నారు. బియ్యం నిల్వలను కూడా పరిశీలించిన కలెక్టర్, సరఫరా విషయంలో ఎలాంటి సమస్యలు వచ్చినా తహసీల్దార్‌తో సమన్వయం చేసుకొని వెంటనే పరిష్కరించుకోవాలని ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. గాలి, నీరు, నేల కాలుష్యం మరియు మానసిక ఆరోగ్యం అంశాలపై నిర్వహించిన ఎలోక్యూషన్ పోటీలో పాల్గొన్న విద్యార్థులకు జిల్లా కలెక్టర్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీవో చెన్నయ్య, ప్రిన్సిపాల్ శోభారాణి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి- ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

- మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక
- అయిదు దశల్లో 99 రోజుల యాక్షన్ ప్లాన్
- ఏప్రిల్ 2న గ్రామ స్థాయిలో గ్రామ సభల నిర్వహణ
- ఏప్రిల్ 16న మండల స్థాయిలో కార్యక్రమం
- మే 2న నియోజకవర్గ స్థాయి కార్యక్రమం
- మే 22న జిల్లా స్థాయిలో కార్యక్రమ
- జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ వేడుక
- జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్



మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 05 మార్చి

మార్చి 6వ తేదీ నుండి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజాపాలన... ప్రగతి ప్రణాళికలు కార్యాచరణ అమలుపై రెవెన్యూ, పంచాయతీ రాజ్, ప్రణాళిక, ఇరిగేషన్, హోం, రవాణా, వ్యవసాయం, ఉద్యానవన, విద్య, వైద్య, మహిళా శిశు సంక్షేమ, హౌసింగ్, తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అయిదు దశల్లో అమలు చేయనున్న 99 రోజుల యాక్షన్ ప్లాన్ గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ క్షుణ్ణంగా వివరించారు. ఆయా శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను పరిష్కరించడం, సేవలను సమర్థవంతంగా అందించడం ప్రతి ప్రభుత్వ ఉద్యోగి బాధ్యత అని పేర్కొన్నారు. మార్చి 6 నుండి జూన్ 12 వరకు వివిధ అంశాలపై ప్రత్యేకకార్యక్రమాలునిర్వహించబడతాయని తెలిపారు. మార్చి 6 నుండి మార్చి 15 వరకు పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ కార్యాలయాలలో ఫైళ్ల పరిష్కరణ అంశంపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యాలయాల పరిశుభ్రత, పెండింగ్ ఫైళ్ల వేగవంతమైన పరిష్కారం, రికార్డుల సక్రమ నిర్వహణ, ప్రజలకు సమయానుకూల సేవలందించడం లక్ష్యంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాలు, మున్సిపాలిటీలలో తడిపొడి చెత్త వేరు సేకరణ, పిచ్చి మొక్కల తొలగింపు, బహిరంగ ప్రదేశాల్లో చెత్త నిర్మూలన, ప్రభుత్వ భవనాల శుభ్రత కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని సూచించారు. ఏప్రిల్ 6 నుండి ఏప్రిల్ 11 వరకు ఆరోగ్యం ఆరోగ్యకరమైన ప్రారంభాలు, ఆశాజనకమైన భవిష్యత్తులు అంశంపై ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాలు, వైద్య పరీక్షలు, గర్భిణీలు మరియు చిన్నారులకు ప్రత్యేక పర్యవేక్షణ, పోషకాహార అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు. ఏప్రిల్ 13నుండి ఏప్రిల్ 18 వరకు సురక్షితంగా చేరుకోండి (Arrive Alive) కార్యక్రమం హోం మరియు రవాణా శాఖల ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని తెలిపారు. రోడ్డు భద్రతపై అవగాహన, ట్రాఫిక్ నియమాల కఠిన అమలు, హెల్మెట్‌సీట్‌బెల్ట్ వినియోగంపై ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. ఏప్రిల్ 20 నుండి ఏప్రిల్ 25 వరకు సంక్షేమం అంశంపై ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖలు ఇందిరమ్మ ఇల్లు పథకం అమలు స్థితిపై సమీక్షలు నిర్వహించి, లబ్ధిదారులకు పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఏప్రిల్ 27 నుండి మే 2 వరకు పిల్లల భద్రత , రక్షణ డ్రగ్స్‌కు నో కార్యక్రమం పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాల రూపంలో అమలు చేయబడుతుందని చెప్పారు. మే 4 నుండి మే 9 వరకు రైతులు వ్యవసాయం అంశం పై వ్యవసాయ, రెవెన్యూ, నీటి పారుదల, విద్యుత్ శాఖలు సమన్వయంతో రైతులకు సాగు సలహాలు, ఎరువులు విత్తనాల లభ్యత, సాగునీటి సరఫరా, నిరంతర విద్యుత్ సరఫరా అంశాలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మే 11 నుండి మే 16 వరకు విద్య అంశంపై పాఠశాలల మౌలిక వసతులు, పరిశుభ్రత, విద్యార్థుల హాజరు, బోధన నాణ్యతపై సమీక్షలు నిర్వహించబడతాయని తెలిపారు. మే 18 నుండి మే 23 వరకు యువత మరియు క్రీడలు అంశంపై క్రీడా పోటీలు, యువజ నోత్సవాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు చేపట్టాలని సూచించారు. మే 25 నుండి మే 30 వరకు మహిళలు అంశంపై మహిళా సాధికారత, స్వయం ఉపాధి, స్వయం సహాయక సంఘాల బలోపేతం, రుణాల సద్వినియోగంపై చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జూన్ 1 నుండి జూన్ 12 వరకు పర్యావరణం అంశం పై వృక్షా రోపణ, ప్లాస్టిక్ నియంత్రణ, పచ్చదనం పెంపు కార్యక్రమాలు నిర్వహించ బడతాయని తెలిపారు. మార్చి 6 నుండి 16 వరకు నిర్వహించనున్న పరిశుభ్రత కార్యక్రమాలపై ప్రత్యేక దిశానిర్దేశం చేస్తూ ప్రతి గ్రామం, మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్య కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, బస్టాండ్లు, రహదారుల వెంట పిచ్చి మొక్కల తొలగింపు, చెత్త నిర్మూలన, తడిపొడి చెత్త వేరు సేకరణను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. మున్సిపాలిటీలలో 100 శాతం పన్ను వసూళ్ల లక్ష్య సాధనకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మహిళా సంఘాల రుణాల పంపిణీ లక్ష్యాలను పూర్తిగా సాధించాలని, తక్కువ వసూళ్లు ఉన్న మండలాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల స్థాపన, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, శ్రీనిధి రుణాల 100 శాతం వసూళ్లపై కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. మండల స్థాయి అధికారులు తమ పరిధిలోని పాఠశాలలను నిరంతర పర్యవేక్షణలో ఉంచి వసతి గృహాల్లో భోజన నాణ్యత, పారిశుద్ధ్య పరిస్థితులను ప్రతిరోజూ తనిఖీ చేయాలని ఆదేశించారు. పాఠశాలల పర్యవేక్షణ పూర్తి బాధ్యత సంబంధిత అధికారులపైనే ఉంటుందని స్పష్టం చేశారు. ఈ 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రతిరోజు నిర్వహించిన కార్యక్రమాల పూర్తి వివరాలను రోజువారీ ప్రగతి నివేదికల రూపంలో సమర్పించాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారీగా పురోగతి, సమస్యలు, తీసుకున్న చర్యలు తదితర వివరాలు సమగ్రంగా నివేదికలో పొందుపరచాలని సూచించారు. కార్యక్రమం అమలుపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగరావు, అదనపు ఎస్పీ మహేందర్ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఆర్డిఓ వెంకటేశ్వర్లు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 5



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని షాదీ ఖానాలో గురువారం రోజున మండలంలోని 45 మందికి కళ్యాణ లక్ష్మి ఒకరికి షాదీ ముబారక్ మొత్తం 46 చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు ఆర్డీవో వెంకటేశ్వర్లు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు చెక్కులు అందుకున్న లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి వెంకటేశ్వర్లు తహసిల్దార్ మాలతి రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ లక్ష్మి స్థానిక సర్పంచ్ మల్లు గారి పద్మ వివిధ గ్రామాల సర్పంచులు లతిక ఎల్లయ్య అర్చన ప్రశాంత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు హమీద్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మండ్లు అధికారులు నాయకులు పాల్గొన్నారు.

# హమాలీల రక్షణ కోసం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

**– సిఐటియు నూతన కమిటీ ఏర్పాటు**

మాడుగులపల్లి/నల్గొండ/మార్చి 5:(తెలంగాణ పత్రిక):–



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా హమాలీల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి సలీం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మాడలపల్లి మండలం కొత్తగూడెంలో సాయి బాలాజీ వేర్ హౌసింగ్ గోదాం హమాలి వర్కర్స్ యూనియన్ కమిటీ సమావేశం గోదాంలో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హమాలీలు వ్యవసాయ మార్కెట్, కూరగాయలు, పండ్ల మార్కెట్, ఎఫ్.సి.ఐ, సిమెంట్, గోదాములో సివిల్ సప్లై, జిసిసి, బేవరేజస్, బజారు ముఠా, ఐకెపి, హమాలీలు, గ్రామీణ హమాలీలు, రైస్ మిల్, ఆయిల్ మిల్, రైల్వే, ఆర్టీసీలో పనిచేసే హమాలీందరి సంక్షేమం కోసం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి, సంక్షేమ పథకాలు అమలు చేసి పేద హమాలీందరిని ఆదుకోవాలని కోరారు. హమాలీలు తమ ఒంటిపై బరువులు మోసి ఎగుమతులు దిగుమతులు చేసి ఈ సమాజానికి అన్ని రకాల సరుకులను అందిస్తూ సమాజాభివృద్ధిలో పారిశ్రామిక ఉత్పత్తి రంగాలలో కీలక భూమిక పోషిస్తున్నారు. ఇంత చాకిరి చేసిన వీరికి ప్రభుత్వం నుండి పి.ఎఫ్. ఈ.ఎస్.ఐ, బోనస్ ప్రమాద బీమా ఆరోగ్య భీమా వంటి చట్టబద్ధ హక్కులు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. 30, 40 సంవత్సరాలు మూటలు మోసి ముసలితనం వచ్చిన తర్వాత వారికి ఎలాంటి భద్రత ఈ ప్రభుత్వాలు కల్పించడం లేదు. 55 సంవత్సరాల వయసు పైబడిన హమాలిందరికీ కనీసం రూ.9000– రూపాయల పెన్షన్ ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హమాలీల శ్రమతో ప్రభుత్వానికి ప్రైవేట్ మార్కెట్లు ఎఫ్సిఐ, సివిల్ సప్లై బేవరేజ్, కోల్డ్ స్టోరేజ్ నుండి కోట్ల రూపాయల ఆధాయం ప్రభుత్వానికి వస్తున్నా హమాలీల సంక్షేమానికి నిధులు కేటాయించకపోవడం అన్యాయం. ఐకెపి కొనుగోలు కేంద్రాలలో పనిచేస్తున్న హమాలీలకు రైతుల నుండి కాకుండా ప్రభుత్వమే నేరుగా బిల్లులు చెల్లించాలి. హమాలీలు లోడింగ్ అన్ లోడింగ్ చేస్తున్నప్పుడు నెట్స్ కడుతున్నప్పుడు ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయినా కాళ్ళు చేతులు నడుములు విరిగిన ఆదుకునే దిక్కులేదు. ప్రభుత్వం నుండి ఎలాంటి ఆర్థిక సహాయం అందించడం లేదన్నారు. హమాలీల రక్షణ కోసం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు కోసం ప్రభుత్వం వెంటనే హమాలీలతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి హమాలీల సమస్యలు పరిష్కరించాలని కోరారు. అనంతరం గోదాం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య జిల్లా కమిటీ సభ్యులు రొండి శ్రీనివాస్, బాలయ్య, వెంకన్న, నాగరాజు, సైదులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీ అధ్యక్షులు కలగోని బాలయ్య ఉపాధ్యక్షులు కొండ సైదులు, వజ్జ నాగరాజు, ప్రధాన కార్యదర్శి రొండీ శ్రీనివాస్, సహాయ కార్యదర్శిలు దొడ్డోని నరేష్, లింగంపల్లి సైదులు, కోశాధికారి మార్త జానయ్య, ప్రచార కార్యదర్శి మార్తి చిరంజీవి, కమిటీ సభ్యులుగా మార్త వెంకన్న, పాతకోట్ల కొండలు, పల్లపు సైదులు, మర్రి మధు, పత్తి నాగరాజు, జేల్లా జానయ్య, గాదరి నేతాజీ, తదితరులు ఎన్నికైనారు.

# ఇల్లు లేని నిరుపేదలకు అండగా నిలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం

**– ప్రభుత్వ సలహాదారు చొరవతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల జోరు**

కామారెడ్డి, మార్చ్ 5, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



ఇల్లు లేని నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలిచిందని కామారెడ్డి జిల్లా దోమకొండ మండలంమాజీ జెడ్పిటిసి సభ్యుడు తీగల తిరుమల గౌడ్. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డిలు అన్నారు. గురువారం దోమకొండలోని మెంగని వజ్రమ్మ కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా. గృహప్రవేశ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని ఆమెకు మాజీ జెడ్పిటిసి సభ్యుడు తిరుమల్ గౌడ్ బట్టలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో మాజీ మంత్రి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కృషితో దోమకొండ మండలంలో ఇప్పటివరకు 444 ఇల్లు మంజూరు కాగా, 406 మంది లబ్ధిదారులు మార్కవుట్ చేసుకున్నారన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో 282 బేస్మేట్, 164 లెంటల్ లెవల్, 110 స్లాబ్, పూర్తి స్థాయిలో ఐదు నిర్మాణాలు జరిగాయని అన్నారు. ఇల్లు లేని నిరుపేదలందరూ ఇల్లు నిర్మించుకోవటానికి సంతోషంగా ముందుకొస్తున్నారని తెలిపారు. పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వల్లే తాము ఇల్లు నిర్మించుకుంటున్నామని సంతోషం వ్యక్తం చేశారు. గృహప్రవేశ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ గోపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లపు శ్రీనివాస్. నర్సారెడ్డి. సీతారాం మధు, సుధాకర్ యాదవ్. శమీ. కలీం. అబ్రమైన రాజు రామచంద్రం. నయీమ్, తదితరులు పాల్గొన్నారు.

# కమార్పల్లి ఎంపీపీ ఎస్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**– పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి అధికారులకు ఆదేశాలు**

వరంగల్ జిల్లా/ఖిలా వరంగల్: మార్చి 5 తెలంగాణ పత్రిక



వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండలంలోని కమర్పల్లి ఎంపీపీ ఎస్ పాఠశాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం ఆకస్మికంగా సందర్శించి పాఠశాల పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల తరగతి గదులు, పరిసరాలను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాల ప్రాంగణం పరిశుభ్రంగా లేకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్, వెంటనే శుభ్రపరిచే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. విద్యార్థులకు అనుకూల మైన పరిశుభ్రమైన వాతావరణం కల్పించాల్సిన బాధ్యత పాఠశాల యాజమాన్యం పై ఉందని తెలిపారు.అనంతరం విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు. వంటగది పరిస్థితులు, వండిన ఆహారం, నిల్వ ఉంచిన సరుకులను పరిశీలించి విద్యార్థులకు పోషకాహారం నాణ్యతగా అందేలా చూడాలని సూచించారు. ఇదే పాఠశాల ప్రాంగణంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని కూడా కలెక్టర్ తనిఖీ చేశారు. చిన్నారులకు అందిస్తున్న పోషకాహార పదార్థాలు, వాటి నిల్వ విధానం గడువు తేదీలను పరిశీలించారు. పిల్లలకు ఎల్లప్పుడూ తాజా నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. పిల్లల ఆరోగ్యం, విద్య పట్ల అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ప్రభుత్వ పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలు పరిశుభ్రంగా ఉండేలా నిరంతరం పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో సుమా,తహసీల్దార్ మహ్మద్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

# పెద సోంతింటి కలను నిజం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

కామారెడ్డి, మార్చి5, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



గ్రామీణ ప్రజల దీర్ఘకాలిక కల అయిన స్వంతింటి సాధన దిశగా కామారెడ్డి జిల్లా జుక్కల్కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, సర్పంచ్ రామన్న, టైగర్ రమేష్, జీవన్, కిరణ్, అతిక్, సర్పంచులు, అలాగే మహమ్మద్ నగర్ మండల యువజన అధ్యక్షులు సంతోష్ రాథోడ్ కీలక పాత్ర పోషించారు. అలాగే సీనియర్ నాయకులు, గంజి హన్మాండ్లు, సిద్దు పటేల్, సాయ గౌడ్, ఇస్మాల్, గ్రామ యువకులు, గ్రామ పెద్దలు, పార్టీ కార్యకర్తలు ఈ కార్యక్రమం లో పాలుగొనడం జరిగింది. .మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, గ్రామానికి చెందిన పేదవారు కలలు కనే స్వంతింటి నిర్మాణానికి సంబంధించిన సమస్యలను ఆయన ముందుండి పరిష్కరించేందుకు కృషి చేశారు. గురువారం మహమ్మద్ నగర్ మండలంలోని గాలిపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన అంశంపై కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి గ్రామస్తులతో సమావేశమ య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు సహకారంతో ప్రభుత్వం పేదలకు ఇళ్ల నిర్మాణంలో అండగా నిలుస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఇళ్ల నిర్మాణం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామంలో మిగిలిన అర్హుల జాబితాను సిద్ధం చేసి, సంబంధిత అధికారులతో సమన్వయం చేసు కుంటూ పనులు వేగవంతం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## గృహాల పై సౌర విద్యుత్ వ్యవస్థల ద్వార విద్యుత్ చార్జీలు తగ్గించుకోవాలి

**– జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**




మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 05 మార్చి

గురువారం కలెక్టర్ కార్యాలయంలో పియం సూర్యఘర్ ప్రచార వాహనాన్ని జెండా ఊపి జిల్లా కలెక్టర్ ప్రారంభించారుఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధానమంత్రి సూర్య గార్ పథకం ద్వారా గృహాలపై సౌర విద్యుత్ వ్యవస్థలు ఏర్పాటు చేసుకొని విద్యుత్ ఖర్చులు తగ్గించుకోవాలన్నారు. ఈ వాహనం మెదక్ జిల్లాలోని వివిధ మండలాలు,గ్రామాలు పర్యటించి పథకం గురించి అవగాహన కల్పించి పథకం యొక్క ప్రయోజనాలను ఎలా పెంపొందించాలో మార్గనిర్దేశనం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన మున్సిపల్ చైర్పర్సన్ పెండెం శ్రీ లక్ష్మీ రామానంద్



నర్సంపేట మార్చి 5 తెలంగాణ పత్రిక

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన నర్సంపేట మున్సిపల్ చైర్మన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ ఈ సందర్భంగా పెండెం శ్రీలక్ష్మి రామానంద్ దేవాలయంలో స్వామివారికి పూజలు నిర్వహించి, నర్సంపేట పట్టణ ప్రజలు అందరూ ఆయురా రోగ్యాలతో, సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని భగవంతుణ్ని ప్రార్థించారు. ఈ పుణ్యక్షేత్ర దర్శనం అనంతరం దేవాలయ అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. నర్సంపేట పట్టణ ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

## టియుడబ్ల్యూజే (ఐజేయు) అధ్యక్షుడిని పరామర్శించిన జిల్లా అధ్యక్షులు సంతోష్



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 5

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల టియుడబ్ల్యూజే (ఐజేయు) అధ్యక్షులు అబ్దుల్ రహీం కు ఇటీవల కంటి ఆపరేషన్ కావడంతో గురువారం రోజున టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు సంతోష్ కుమార్ పరామర్శించారు అనంతరం సంతోష్ కుమార్ మాట్లాడుతూ అబ్దుల్ రహీం త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిపోర్టర్లు బొంగు మల్లేశం సిరిపురం అంజయ్య బోయ లక్ష్మణ్ పరిచూరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగలకు అన్యాయం చేసింది



కామారెడ్డి, మార్చ్ 5, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకులు సమావేశం జిల్లా మహిళా అధ్యక్షురాలు సత్తి గారి లక్ష్మి నేతృత్వంలో గురువారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని రోడ్డు భవనాల అతిథి గృహంలో సమావేశం జరిగింది. కాంగ్రెస్ పార్టీ మాదిగలకు తీవ్ర అన్యాయం చేసింది పార్లమెంటు స్థానాల్లో కేటాయించకపోవడం వల్ల మరియు కనీసం రాజ్యసభ స్థానం అయిన మాదిగలకు కేటాయించాలని మందకృష్ణ మాదిగ గారు బహిరంగ లేక రాహుల్ గాంధీకి రాసిన రాష్ట్రంలో అత్యధిక మెజార్టీ ఉన్న మాదిగలకు రాజ్యసభ సీటు కేటాయించకపోవడం శోచనీయం అని మాదిగలకు కాంగ్రెస్ పార్టీ తీవ్ర అన్యాయం చేస్తుంది రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ మూల్యం చెల్లించక తప్పదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీస్ రాష్ట్ర కార్యదర్శి మాజీ బట్ట వెంకట్ రాములు కొత్త యాదగిరి కొత్తూరు సాయి బాలమణి గంగారం లెగ్గల రాజు లక్ష్మణ్, రాజు, రామస్వామి,సాయిలు, లావణ్య,రేణుక,సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత, మాదకద్రవ్యాల నివారణ పై విద్యార్థులకు అవగాహన



కామారెడ్డి,మార్చి 5,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా రవాణా అధికారి జె. శ్రీనివాస్ ఆదేశాల మేరకు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గర్గుల్ లో రోడ్డు భద్రత మరియు మాదకద్రవ్యాల నివారణపై విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ ఎల్లయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రవాణా శాఖ అధికారులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సహాయక మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ కె. ఉదయ్ కుమార్, కృష్ణ తేజ విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. "ప్రతి ఒక్క విద్యార్థి విధిగా రోడ్డు భద్రత నియమాలను పాటించాలి. నిర్లక్ష్యం కారణంగా జరిగే ప్రమాదాలను నివారించేందుకు ట్రాఫిక్ నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి" అని సూచించారు. కృష్ణ తేజ మాట్లాడుతు యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి,ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీ భగలముఖి దేవి శక్తి పీఠాన్ని దర్శించిన అదనపు ఎస్పీ ఎస్. మహేందర్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 05 మార్చి



మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ ఈ రోజు శివంపేట్ గ్రామంలోని ప్రసిద్ధ శ్రీ భగలముఖి దేవి శక్తి పీఠాన్ని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు దేవస్థాన అధికారులు, అర్చకులు సాదరంగా స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలు శాంతి, సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో శివంపేట్ ఎస్ఐ మధుకర్ రెడ్డి, శివంపేట్ సర్పంచ్, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో రామారెడ్డి హెడ్ కానిస్టేబుల్ మృతి

కామారెడ్డి, మార్చి 5, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లారామారెడ్డి పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తున్న కృష్ణమూర్తి గురువారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు. గత మూడేళ్లుగా రామారెడ్డి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్నారు. అయితే కొద్దిరోజుల పాటు రామారెడ్డిలోనే నివాసం ఉన్న ఆయన ఇటీవల హైదరా బాద్ నుంచి రామారెడ్డి కి రాకపోకలు సాగిస్తున్నారు. గురువారం ఉదయం అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందాడు. దీంతో రామారెడ్డి పోలీస్ స్టేషన్లో విషాదం నెలకొంది. పోలీస్ స్టేషన్ సిబ్బందితో పాటు పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులతో కృష్ణమూర్తి కలివిడిగా ఉండేవాడనిఅలాంటి వ్యక్తి అకాల మరణం రామారెడ్డి సిబ్బందితో పాటు మండల ప్రజలు ఆయన సేవలను తలుచుకుని బాధపడ్డారు. మరో ఐదారు నెలల్లో ఆయన పదవీవిరమణ ఉన్నట్టుగా తెలుస్తోంది.

## వార్షిక బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్...

వీణవంక ప్రతినిధి,మార్చి 5 ( తెలంగాణ పత్రిక).



వీణవంక మండలం చల్లూరు గ్రామంలో గురువారం శ్రీ గణపతి, శ్రీ పార్వతీ సమేత శ్రీ మహాలింగేశ్వర స్వామి దేవాలయం ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా జరుగుతున్న ఉత్సవాలలో బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు హుజూరాబాద్ బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి, బీజేపీ నాయకులు ఎర్రబెల్లి సంపత్ రావు, పెద్ది మల్లారెడ్డి, ఎనగంటి శ్రీనివాస్ యాదవ్, చొప్పరి వేణు, రమేష్ గౌడ్, రాజారామ్ గౌడ్, నవీన్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## 99 రోజులపాటు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జిల్లాలో కొనసాగుతుంది

- కామారెడ్డి జిల్లా కలెక్టర్
- కామారెడ్డి జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన కార్యక్రమం మేరకుప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక

కామారెడ్డి ,మార్చి 5, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)




పురపాలక సంఘాలలో 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మార్చి 6, 2026 నుండి మార్చి 15, 2026 వరకు పరిసరాల పరిశుభ్రతకు సంబంధించి మునిసిపాలిటీ చేపడుతున్న అన్ని కార్యక్రమాలలో పాల్గొంటానని మనసా, వాచా, కర్మణా నా వంతుగా మునిసిపాలిటీ యొక్క అభివృద్ధికి కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. కామారెడ్డిజిల్లా కలెక్టర్ఆశిష్ సాంగ్వాన్ అధ్యక్షతన గురువారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక పై సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఏ సి ఎల్ బి మధుమోహన్, ఆర్డీఓ వీణ, సబ్ కలెక్టర్లు, ఆర్‌డీవోలు, జిల్లా పంచాయతీ అధికారి, జడ్పీ సీఈఓ, డిడబ్ల్యుఓ, ఐడీఓసీ నుండి అన్ని ఎంఎస్‌వోలు, డీఎల్‌పీవోలు, ఎంపీడీవోలు, ఎంపీఓలు ఎంసీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా చేపట్టాల్సిన కార్యక్రమాల పురోగతిని సమీక్షిస్తూ, సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికను జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులకు సూచించారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా మార్చి 6 నుండి జూన్ 12 వరకు 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం గుర్తించిన పది ప్రధాన అంశాలలో "అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో పర్యావరణ పరిశుభ్రత , ఫైల్ క్లియరెన్స్" కార్యక్రమాన్ని మున్సిపల్ శాఖ ద్వారా ప్రత్యేకంగా చేపట్టాలని పేర్కొన్నారు. మార్చి 6 నుండి మార్చి 15 వరకు ఈ కార్యక్రమాన్ని మున్సిపాలిటీల లో ప్రత్యేకంగా నిర్వహించనున్న నేపథ్యంలో మొదటి రోజు మున్సిపాలిటీల పరిధిలోని అన్ని వార్డుల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని, లాంఛనంగా ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. అలాగే మున్సిపల్ స్థాయిలో ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, ప్రముఖులు , ప్రజల సమక్షంలో 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక ప్రారంభ కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించడం, 99 రోజుల ప్రణాళిక లక్ష్యాలు , రోజువారీ కార్యక్రమాలను వివరించడం, ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొనే అధికారులు , ప్రజలందరూ ఈ కార్యాచరణ ప్రణాళికను విజయవంతంగా పూర్తి చేసేందుకు ప్రతిజ్ఞ చేయాలని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో శుభ్రతా కార్యక్రమాలు నిర్వహించి పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదేశించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో మార్చి 6 నుండి మార్చి 15, 2026 వరకు ఏకకాలంలో పరిశుభ్రత డ్రైవ్ పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్ డ్రైవ్ నిర్వహించాలని ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం, మున్సిపల్ కమిషనర్లు ప్రజా ప్రతినిధులతో కలిసి పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. శిక్షణా కార్యక్రమం 99 రోజుల కార్యక్రమ లక్ష్యాలు, అమలు విధానం పై అవగాహన కల్పించేందుకు: మార్చి12, 2026న జిల్లాలో శిక్షణా కార్యక్రమం నిర్వహించాలని, ఇందులో ముఖ్యంగా కొత్తగా ఎన్నికైన స్థానిక సంస్థల ప్రతినిధులు సర్పంచ్‌లు, చైర్‌పర్సన్‌లు, వార్డు మెంబర్లు పాల్గొనాలని, ఈ శిక్షణలో ప్రభుత్వ పథకాలు, ప్రజా పాలన ప్రగతి ప్రాణిక కార్యక్రమంపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో అంతర్గత కలహాలు.. నేతల పై తీవ్ర ఆరోపణలు

- దయాకర్ రావు తొత్తులుగా ఉంటూ ప్రజలను మోసం చేశారు
- రెబల్ అభ్యర్థుల వల్లే పార్టీకి భారీ నష్టం: కాంగ్రెస్ నాయకుల ఆవేదన

పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :



కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు మళ్లీ బహిర్గతమయ్యాయి. పార్టీకి చెందిన కొంతమంది నాయకులు కోవర్ట్‌లుగా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీకి తీవ్ర నష్టం కలిగిస్తున్నారని స్థానిక కాంగ్రెస్ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా దయాకర్ రావు అనుచరులుగా వ్యవహరిస్తూ పార్టీని లోపల నుంచే దెబ్బ తీస్తున్నారని ఆరోపించారు. స్థానికంగా కాంగ్రెస్ పార్టీకి నష్టం కలిగించేందు కు కొందరు నాయకులు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని వారు పేర్కొన్నారు. దేకుడు బాబా, డేరా బాబా వంటి వ్యక్తుల ప్రభావంతో కాంగ్రెస్ పార్టీకి తీవ్ర నష్టం జరిగిందని వారు విమర్శించారు. పార్టీకి విధేయులమని చెప్పుకుంటూ, బయట మాత్రం బిఆర్ఎస్ కు అనుకూలంగా పనిచేస్తూ కాంగ్రెస్ నాయకులను ఓడించే కుట్రలు పన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఎదురైన పరాజయాలకు ప్రధాన కారణం రెబల్ అభ్యర్థులేనని నాయకులు పేర్కొన్నారు. పార్టీలోనే ఉంటూ వెన్నుపోటు పొడవడం వల్లే మేము విడిపోయే పరిస్థితి వచ్చిందని వారు తెలిపారు. సీనియర్ నాయకులమని చెప్పుకుంటూ పార్టీకి నష్టం కలిగించేలా వ్యవహరించడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తున్న కోవర్ట్ నాయకులను వెంటనే పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ విషయంపై త్వరలోనే టీపీసీసీ అధ్యక్షుడికి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. పార్టీని బలోపేతం చేయాల్సిన సమయంలో కొందరు నాయకులు గ్రూపు రాజకీయాలు చేస్తూ పార్టీ ప్రతిష్టను దెబ్బతీస్తున్నారని మండిపడ్డారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 9,వార్డు కౌన్సిలర్ లు మాట్లాడుతూ..తీవ్ర విమర్శలు చేశారు. తమతోనే ఉంటూ తమ వార్డుల్లో తప్పుడు ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడించే కుట్రలు పన్నారని ఆరోపించారు. పార్టీకి చెందిన కొంతమంది నాయకులు ప్రత్యర్థి పార్టీలకు అనుకూలంగా పనిచేస్తూ కాంగ్రెస్ కార్యకర్తలను నిరుత్సాహపరిచారని అన్నారు. తాజాగా జరిగిన ఎన్నికల్లో జరిగిన నష్టం భవిష్యత్‌లో జరగకుండా వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు. ముఖ్యంగా రాబోయే జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో ఇలాంటి పరిస్థితులు మళ్లీ పునరావృతం కాకుండా పార్టీ అధిష్టానం తక్షణమే జోక్యం చేసుకోవాలని కోరారు. గ్రూపు రాజకీయాలు చేస్తూ పార్టీకి నష్టం కలిగిస్తున్న కాకిరాల హరిప్రసాద్, రామ సహాయం కృష్ణ కిషోర్ రెడ్డి లపై వెంటనే చర్యలు తీసుకుని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. అవసరమైతే ముఖ్యమంత్రిని కూడా కలిసి ఈ విషయంపై ఫిర్యాదు చేస్తామని తెలిపారు. పార్టీలో ఉండి పార్టీకి వ్యతిరేకంగా పనిచేసే నాయకులను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని వారు స్పష్టం చేశారు. గ్రూపు రాజకీయాలు చేస్తూ కాంగ్రెస్ పార్టీని బలహీనపరచే ప్రయత్నాలు చేస్తున్న వారిని బయటకు పంపించే వరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. అంతేకాకుండా కొంతమంది నాయకులు తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం రాజకీయాలను వాడుకుంటు న్నారని ఆరోపించారు. సెటిల్మెంట్లు, భూవివాదాలు వంటి అంశాల్లో జోక్యం చేసుకుని పార్టీ ప్రతిష్టను దెబ్బతీస్తున్నారని విమర్శించారు. దొంగ పత్రాలు సృష్టించి భూముల సెటిల్మెంట్లు చేసుకున్న చరిత్ర కొందరికి ఉందని ఆరోపించారు. ఇలాంటి వ్యక్తులు కాంగ్రెస్ పార్టీ పేరును ఉపయోగించుకుని ప్రజలను మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. పార్టీని బలోపేతం చేయాలంటే ముందుగా ఇలాంటి కోవర్ట్ నాయకులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వారు అన్నారు.

# హైదరాబాద్‌లో మరో రియల్ మోసం

-మొదటిపేజీ తరువాయి

మరోవైపు సుధాకర్ కూతురు అల్లుడు పరారీలో ఉన్నారు. నెల్లూరు జిల్లా కావలకు చెందిన పసుపులేటి సుధాకర్ ఐదవ తరగతి వరకే చదువుకున్నాడు. భవన నిర్మాణ కార్మికుడిగా సెంట్రింగ్ మేస్త్రిగా పని చేశాడు. నెల్లూరులో బతకలేక తెలంగాణకు మకాం మార్చాడు. ఇళ్ల నిర్మాణంలో కిటుకులు నేర్చుకున్నాడు. అంచలంచలుగా ఎదిగాడు. త్రిపురా కన్స్ట్రక్షన్స్ కంపెనీ పెట్టాడు. కోట్ల రూపాయలు కళ్ళరా చూశడు. కావలిలో 100 ఎకరాలకు పైగా భూములు కొనుగోలు చేశాడు. డబ్బుకు కొదువ లేదు. కాబట్టి పొలిటీషియన్ కావాలనుకున్నాడు. ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఎన్నికల్లో పోటీకి చకచక పావులు కదిపాడు. 2019లో జనసేనలో చేరిన సుధాకర్ కావలి నియోజక వర్గం నుంచి పోటీ చేశాడు. కోట్ల రూపాయలు ఖర్చు చేసిన గెలవలేకపోయాడు. తిరిగి హైదరాబాద్ కు చేరుకొని కొద్ది రోజులు బీజెపీలో చేరాడు. తర్వాత కోట్ల రూపాయలు ఫండింగ్ చేస్తానంటూ టీడీపీ, వైసీపీ ముఖ్యనేతలతో లాబీయింగ్ చేశాడు. కానీ అవేవి పని చేయలేదు. దీంతో స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగితే డిపాజిట్ కూడా రాలేదు. 2019, 2024 ఎన్నికల్లో దాదాపు 150 కోట్ల రూపాయలు ఖర్చు చేశాడు సుధాకర్. అప్పటివరకు తాను సంపాదించిన దానితో పాటు ప్లాట్ల పేరుతో జనం నుంచి వసూలు చేసిన డబ్బును కూడా ఎన్నికలలో ఖర్చు పెట్టేసాడు. దీనితో ఇంకేముంది జనం ముందు దోషిగా నిలబడ్డాడు. పసుపులేటి సుధాకర్ పై గతంలో మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ నయీంకి బినామిగా పని చేశాడనే ఆరోపణలు కూడా ఉన్నాయి. అలాగే కొందరు ప్రముఖ రాజకీయ నేతలతో సన్నిహిత సంబంధాలను అడ్డం పెట్టుకొని త్రిపురా కన్స్ట్రక్షన్స్ కంపెనీని ఏర్పాటు చేశాడు. అయితే ప్లాట్ల విక్రయాల్లో జనం నెత్తిన కుచ్చుటేపి పెట్టేసాడు. దీంతో లబోదిబో అంటున్నారు బాధితులు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# కామారెడ్డిలో భూ వివాద అక్రమ ఆక్రమణల పై రైతుల ఆందోళన

కామారెడ్డి, మార్చి 5, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలం అబ్దుల్ నగర్ శివారులో తమ భూములను కొందరు వ్యక్తులు అక్రమంగా ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్నారని, దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని బాధితులైన రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు 70 ఏళ్లుగా భూమిపై హక్కు ఉందని, అన్ని ప్రభుత్వ అనుమతులు, పత్రాలు ఉన్నాయని రైతులు తెలిపారు. కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలం అబ్దుల్ నగర్ శివారులో తమ భూములను కొందరు వ్యక్తులు అక్రమంగా ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్నారని, దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని బాధితులైన రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు 70 ఏళ్లుగా భూమిపై హక్కు ఉందని, అన్ని ప్రభుత్వ అనుమతులు, పత్రాలు ఉన్నాయని రైతులు తెలిపారు. అబ్దుల్ నగర్ శివారులోని సర్వే నెంబర్లు 89, 95, 106, 122లలోని భూములను గత 70 సంవత్సరాలుగా తాము సాగు చేసుకుంటున్నామని, 2026 వరకు కూడా ఆ భూముల్లో పంటలు పండించుకునే స్థితిలోని ఉన్నామని రైతులు తెలిపారు. 1982లో కామారెడ్డి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ద్వారా పట్టాలు పొందామని, తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన కొత్త పాసుబుక్కులు, రైతుబంధు పథకం లబ్ధి కూడా పొందుతున్నామని, పాత పాసుబుక్కులు కూడా ఆధారాలుగా ఉన్నాయని



వివరించారు. అయితే, కొందరు వ్యక్తులు తమ భూములపై హక్కులు చూపుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ఈ విషయంపై ఎమ్మార్వో, ఆర్డీవో కార్యాలయాలకు నోటీసులు వచ్చినప్పుడు అవసరమైన అన్ని పత్రాలను సమర్పించామని రైతులు పేర్కొన్నారు. తమ భూములపై పూర్తిస్థాయి విచారణ జరిపి, నిజానిజాలను నిర్ధారించి, తమకు న్యాయం చేయాలని స్థానిక ఎమ్మార్వో, ఆర్డీవోలను బాధితులైన రైతులు కోరుతున్నారు.

# కామారెడ్డిలో చలివేంద్రం ప్రారంభం

కామారెడ్డి ,మార్చి 5, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

వేసవి కాలంలో ప్రజలకు చల్లటి తాగునీరు అందించేందుకు కామారెడ్డి పట్టణంలో కెఆర్‌కే సన్ షైన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సీనియర్ సివిల్ జడ్జి టి. నాగరాణి గురువారం ప్రారంభించారు. వేసవి కాలంలో ప్రజలకు చల్లటి తాగునీరు అందించేందుకు కామారెడ్డి పట్టణంలో కెఆర్‌కే సన్ షైన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సీనియర్ సివిల్ జడ్జి టి. నాగరాణి ప్రారంభించారు. కామారెడ్డి పట్టణంలోని సుభాష్ రోడ్డులో, డైలీ మార్కెట్ వద్ద ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ట్రస్ట్ ఫౌండర్ మహమ్మద్ ఖలీలుల్లా మాట్లాడుతూ, తమ ట్రస్ట్ 15 ఏళ్లుగా సమాజ సేవలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. ముఖ్యంగా వేసవిలో రైతులు, కూలీలు, వ్యాపారులు, ప్రజలు దాహార్తితో ఇబ్బంది పడకుండా చల్లటి నీరు అందించడమే లక్ష్యమని చెప్పారు. ఈ చలివేంద్రంలో చల్లటి మంచినీటితో పాటు మజ్జిగ, అంబలి (రాగి జావ) వంటి శీతల పానీయాలను ఉచితంగా అందిస్తున్నట్లు ట్రస్ట్ సభ్యులు తెలిపారు. ప్రజలు ఈ సదుపాయాన్ని




సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ చలివేంద్రం ఏర్పాటుతో వేసవిలో ప్రజలకు ఉపశమనం లభించనుంది. ఇది ట్రస్ట్ యొక్క నిరంతరాయ సామాజిక సేవకు నిదర్శనం. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఇన్‌చార్జ్ నేహా నాజ్, ఫీల్డ్ ఆఫీసర్లు రష్మిత, తస్లీమ్ మరియు పలువురు వ్యాపారవేత్తలు పాల్గొన్నారు.

# పాత పింఛను వర్తింపజేయాలి

- కత్తుల రాంరెడ్డి, తపస్ నంగునూరు మండల అధ్యక్షుడు

నంగునూరు, మార్చి 5(తెలంగాణ పత్రిక):

కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మెమో నంబర్ 57/4 మరియు 57/5 ప్రకారము 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు ప్రభుత్వం తక్షణమే పాత పింఛను విధానం వర్తింపజేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) నంగునూరు మండల శాఖ అధ్యక్షుడు కత్తుల రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి బొజ్జ చంద్రకాంత్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2003 ఉద్యోగ ఉపాధ్యాయ పాత పెన్షన్ పోరాట సమితి ఆధ్వర్యంలో ఈనెల 7వ తేదీన ఇందిరాపార్క్ వద్ద నిర్వహిస్తున్న మహా విజ్ఞాపన సభకు మద్దతు కోరిన 2003 డీ ఎస్సీ ఉపాధ్యాయులకు సంఘీభావం గురువారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీఎస్సీ-2003 ఉపాధ్యాయులను అన్యాయంగా నూతన పింఛను విధానంలోకి తీసుకు వచ్చారని విమర్శించారు. ఇరవై సంవత్సరాలుగా డీ ఎస్సీ 2023 ఉపాధ్యాయులు ఎన్నో న్యాయ పోరాటాలు చేశారని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర హైకోర్టు 2003- డీఎస్సీ వారికి పాత పింఛను విధానం వర్తింప చేయాలని తీర్పు ఇచ్చిందన్నారు. తక్షణమే 2003 ఉద్యోగ ఉపాధ్యాయులందరికీ పాత పింఛను విధానం వర్తింప చేసి, జీపీఎఫ్ నెంబర్లను కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల ప్రధాన కార్యదర్శి చంద్రకాంత్



మాట్లాడుతూ 2003- డీఎస్సీ ఉద్యోగ ఉపాధ్యాయులకు పాత పింఛను విధానం వర్తింప చేయడానికి అవసరమయ్యే న్యాయపోరాటానికి తపస్ మద్దతు ఇస్తుందని చెప్పారు. ఈ అంశంపై ఎమ్మెల్సీ మల్క కొమురయ్యకు తక్షణమే నివేదిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 2003 డీఎస్సీ ఉపాధ్యాయులు గడీల శ్రీకాంత్, అనుముల వీరేశం, పయ్యావుల జైపాల్ యాదవ్ , సింగిరెడ్డి రమణారెడ్డి, నిమ్మ భాస్కర్ రెడ్డి మెరుగు వెంకటేశ్, మహదేవ్, రామకృష్ణ, నారాయణరెడ్డి, కొత్తపల్లి రవి, మట్ట శ్రీకాంత రెడ్డి, రాములు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి పరామర్శ రూ.5 వేల ఆర్థిక సాయం

- 50 కిలోల బియ్యం అందజేత

నంగునూరు, మార్చి5(తెలంగాణ పత్రిక)

నంగునూరు మండలం సిద్ధన్నపేట గ్రామానికి చెందిన పంగ నరసింహ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. గ్రామ సర్పంచ్ సంగు పురేందర్ ద్వారా తెలుసుకున్న యువ పారిశ్రామికవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి గురువారం సిద్ధన్నపేటలో పంగ నరసింహారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా రూ.5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంగు పురేందర్, బండి నర్సింలు, ముత్యాల వెంకటస్వామి, సంగు ఆంజనేయులు, పంగ మహేందర్ రెడ్డి, పులగూర్ల శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

50 కేజీల బియ్యం అందజేత

సిద్ధన్నపేట గ్రామ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో పంగ నరసింహారెడ్డి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిద్ధన్నపేట గ్రామ ఉపసర్పంచ్ చిలకల తిరుపతిరెడ్డి, బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు



పరకాల తిరుపతిరెడ్డి, రెడ్డి సంఘం సభ్యులు డాకూరి శ్రీనివాసరెడ్డి, పులగూర్ల శ్రీనివాసరెడ్డి, మనోహర్ రెడ్డి, పులగూర్ల కనకారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద యువతి పెళ్లికి పుస్తె, మెట్టెల అందజేత

నంగునూరు, మార్చి 5(తెలంగాణ పత్రిక):

సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రానికి చెందిన పేద కుటుంబం రాగుల లక్ష్మి, మైసయ్య దంపతుల కుమార్తె స్రవంతి వివాహం గురువారం జరిగింది. స్రవంతి వివాహానికి నంగునూరుకు చెందిన ఫణిరాజు ఆర్థిక సహాయంతో పుస్తె మెట్టెలను టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి గురువారం స్రవంతి తల్లిదండ్రులు లక్ష్మి, మైసయ్యలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అనరాజు నాగరాజు, చెలికాని యాదగిరి, రాగుల కనకయ్య, అనరాజు మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## కాన్వాయిగూడెం గ్రామ నాయకత్వానికి ఘన సత్కారం

- సర్పంచ్ హరీష్ యాదవ్ బృందాన్ని అభినందించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి
- అభివృద్ధిలో ఆదర్శంగా నిలవాలని సూచన



పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :

గ్రామాభివృద్ధి కోసం కృషి చేస్తున్న కాన్వాయిగూడెం గ్రామ ప్రజాప్రతినిధులను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అభినందించారు. బుధవారం పెద్దవంగర మండలం కాన్వాయిగూడెం గ్రామానికి చెందిన సర్పంచ్ కాసాని హరీష్ యాదవ్, ఉపసర్పంచ్ ఈడబోయిన లింగయ్య యాదవ్‌తో పాటు వార్డు సభ్యులను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు అహర్నిశలు శ్రమించాల్సిన అవసరం ఉందన్నారు. కాన్వాయిగూడెం గ్రామంలో సర్పంచ్ హరీష్ యాదవ్ నాయకత్వంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ప్రజాప్రతినిధులు సమిష్టిగా పనిచేయాలని తెలిపారు.గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్న వార్డు సభ్యులు, పార్టీ కార్యకర్తలను కూడా ఆయన అభినందించారు. గ్రామ ప్రజల సహకారంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రీ స్కూల్ పిల్లల, గర్భిణీల, బాలింతల ఆరోగ్య సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం..

- లస్మక్క పల్లి గ్రామ సర్పంచ్ గెల్లు శ్రీనివాస్..



వీణవంక ప్రతినిధి , మార్చి 5( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలం లస్మక్కపల్లి గ్రామంలో అంగన్వాడి సెంటర్‌లో గురువారం ఆరోగ్యలక్ష్మి నూతన కమిటీ ఆధ్వర్యంలో అంగన్వాడి పిల్లలకు గ్రామసర్పంచ్ గెల్లు శ్రీనివాస్, పాలకవర్గ సభ్యుల చేతుల మీదుగా యూనిఫామ్ అన్నప్రాసన, లబ్ధిదారులకు టి హెచ్ ఆర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడీల బలోపేతానికి ఆరోగ్య లక్ష్మి పథకాన్ని ప్రవేశ పెట్టిందని, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, ప్రీస్కూల్ పిల్లలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా గుడ్లు, పాలు, పౌష్టికాహారం, బాలామృతం, కురుకురేలను అందిస్తూ, మహిళల ఆరోగ్య సంక్షేమానికి కృషి చేస్తుందని, గర్భిణీ మహిళలు, బాలింతలు, పిల్లలకు ఆరోగ్య సంరక్షణకు సరైన సమయంలో టీకాలు అందించాలని,అంగన్వాడి కేంద్రాలను ఉపయోగించు కొని, ఆరోగ్యవంతమైన జీవనాన్ని పొందాలని, ప్రీస్కూల్ పిల్లలకు ఏక రూపు దుస్తులను అందజేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తో పాటుగా పాలకవర్గ సభ్యులు,అంగన్వాడి టీచర్ మల్లీశ్వరి, ఆయా ,గర్భిణీలు, బాలింతలు, ప్రీస్కూల్ పిల్లలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ రూ.10 వేల ఆర్థిక సాయం



నంగునూరు, మార్చి 5(తెలంగాణ పత్రిక):

నంగునూరు మండలం రాజగోపాలపేట గ్రామంలో బీజేపీ నాయకుడు ముక్క అనిల్ తల్లి ముక్క లక్ష్మి ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న బీజేపీ సిద్దిపేట జిల్లా మాజీ అధ్యక్షుడు, బీజేపీ రాష్ట్ర నాయకుడు నాయిని నరోత్తమ రెడ్డి గురువారం రాజగోపాల పేటలోని ముక్క అనిల్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ముక్క అనిల్ ను ఓదార్చారు. రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు.